17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 16 మార్చి 2024 | పేజీలు 15

### షికారీలు ఇంటి పట్టాలను

# సద్వినియోగం చేసుకోవాలి

**సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తాం**

**జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :**

షికారీలు ఇంటి పట్టాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని ఎన్టీఆర్ కాలనీలో పరివర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, ఆర్డీవో జీ.వెంకటేష్, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డిఎస్పి వీర రాఘవరెడ్డి, సీఐ విశ్వనాథ్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 65 మంది షికారీలకు ఇంటి పట్టాలను జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఇంటి పట్టాలు అందించామని, దాన్ని అమ్ముకోకూడదన్నారు. అందరూ ఇంటిని కట్టుకుని అక్కడ నివాసం ఉండాలన్నారు. షికారీలు ఆరు మందితో కమిటీని

మిగతా 02 ▸▸



### 17న గ్రూప్-1 పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- « జిల్లాలో 33 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- « హాజరుకానున్న 11,597 మంది అభ్యర్థులు
- « నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్**

ప్రభుత్వం ఈనెల 17వ తేదీన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రూప్- 1 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను పక డ్బందీగా చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈనెల 17వ తేదీన నిర్వహించనున్న ఏపీపీఎస్సీ, గ్రూప్- 1 పరీక్షలపై లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూప రింటెండెంట్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వ రూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఏఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, ఏపీపీఎస్సీ అసిస్టెం ట్ సెక్రటరీ కె.శ్రీనివాసులు, సెక్షన్ ఆఫీసర్లు యోగేశ్వరరావు, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన ఆదివారం ఏపీపీఎస్సీ, గ్రూప్ - 1 సర్వీసెస్ స్క్రీనింగ్ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షలను 17న ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 02:00 గంటల నుంచి 04:00 వరకు పరీక్షలు రెండు సెషన్ లలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రూప్ - 1 పరీక్షల కోసం జిల్లాలో 33 వెన్యూ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిం దని, పరీక్షలకు 11,597 మంది అభ్య ర్థులు హాజరుకానున్నారన్నారు. పరీక్షల కోసం 33 మంది లైజన్ ఆఫీసర్ల (సీనియర్ జిల్లా స్థాయి అధికారులు)ను నియమించడం జరిగిందని,

మిగతా 3లో





ముస్లింలను ఆత్మీయంగా పలకరించిన అమిలినేని సురేంద్రబాబు

ప్రత్యేక ప్రార్థనల కోసం ఏర్పాట్లు

వారితో కలిసి పాల్గొన్న సురేంద్రబాబు

### కని విని ఎరుగని రీతిలో

# ఇఫ్తార్ విందు

04

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని పట్టణంలో శుక్రవారం సాయంత్రం ముస్లింల కోసం ప్రత్యేకంగా ఆత్మీయ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని తెలుగుదేశం



## పేదల ఆరోగ్యానికి వైయస్సార్ ప్రభుత్వం అండ

**సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన : ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి**

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పేదలఆరోగ్యానికి వైయస్సార్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. పెద్దవడుగూరు మండల పరిధిలోని ఏ తిమ్మాపురం, జి వెంకటం పల్లి, కాశేపల్లి, సి రామరాజు పల్లి, చిన్నవడుగూరు, లచ్చిం పల్లిగ్రామాలలో శుక్రవారం పర్యటించారు. 9 మంది బాధితులకు 3.84 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మె ల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

మిగతా 3లో



## గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మెట్టు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలం గోవిందవాడ గ్రామం లో గ్రామ సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమని తెలియజేశారు. గ్రామంలో అర్హులైన వారిని గుర్తించడం వారికి సంక్షేమ పథకాలను అందించేందుకు సచివాలయ వ్యవస్థ ఎంతగానో దోహదం చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా వాటిని అనుసరిస్తున్నారని తెలిపారు. ఆయన చేస్తున్న పాలనే ఇతరులకు ఆదర్శమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైసీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రజా ప్రభుత్వం

# త్వరలోనే రాబోతోంది

- ప్రజల మద్దతు అవసరం
- కార్యకర్తలే అండ దండ
- దౌర్జన్యాలు చేసే ప్రభుత్వం కనుమరుగవుతుంది
- రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వం స్థాపన జరుగుతుంది
- చెన్నేకొత్తపల్లి మండలంలో ఈసారి భారీ మెజార్టీ ఖాయం
- బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పరిటాల సునీతకు విశేష ఆదరణ
- వైసీపీ నుంచి టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు

03

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరింపులతో సాగుతున్న పాలన త్వరలోనే కనుమరుగవుతుందని.. రెండు నెలల్లో ప్రజా ప్రభుత్వ స్థాపన

### రాష్ట్ర పురోభివృద్ధికి

# తెలుగుదేశం ప్రభుత్వం రావాలి

- సూపర్ సిక్స్ పథకాలతో మహిళాభివృద్ధి
- మహిళా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ప్రధాన లక్ష్యం
- మహిళలకు ఎన్నో పథకాలను అందించిన ఘనత తెలుగుదేశం పార్టీది : అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**



రాష్ట్ర పురోభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని కళ్యాణదుర్గం ఉమ్మడి తెలుగుదేశం జనసేన పార్టీ అభ్యర్థి అమీలినేని సురేంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం ప్రజా వేదికలో మహిళలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్ర పురోభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. సూపర్ సెక్స్ పథకాల ద్వారా మహిళల అభ్యున్నతి సాధ్యమవుతుందని తెలియజేశారు. గతంలో మహిళలకు పెద్ద ఎత్తున సీట్లను కేటాయించి వారికి ఉన్నత పదవులను అందించిన ఘనత తెలుగుదేశం పార్టీదని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మహిళా పక్షపాతిగా వ్యవహరిస్తూ

మిగతా 3లో

రంజాన్ వేళలు
ఇఫ్తార్ ( సాయంత్రం)
6.31 ( గురువారం )
సహారీ ( ఉదయం)
5.11 ( శుక్రవారం )

## చికిత్స పొందుతూ ఇంటర్ విద్యార్థి మృతి

### హాస్పిటల్ ఎదుట బంధువులు ఆందోళన



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : నగరంలోని శ్రీనివాస న్యూరో హాస్పిటల్ నందు ఎ.నారాయణపురం గ్రామానికి చెందిన అంకిత (19) అనే అమ్మాయి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గత రెండు రోజుల క్రితం మెదడులో గడ్డ ఉందని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరారు. గత ఆరు నెలలుగా చికిత్స కోసం దాదాపు రూ.8లక్షలకు పైగా ఖర్చు చేశామని, అయినా మా కూతురు మాకు దక్కలేదని తల్లిదండ్రులు మీడియా ఎదుట వాపోయారు. శ్రీనివాస న్యూరో హాస్పిటల్ డాక్టర్ల నిర్లక్ష్యంతోనే తమ బిడ్డను పోగొట్టుకున్నామని, తమ బిడ్డకు రక్తం తక్కువగా ఉందని రక్తం ఎక్కించే సమయంలో అది వికటించి మృతి చెందిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

## చీనిలో యాజమాన్య పద్ధతులు, బెట్ట పరిస్థితులపై అధ్యయనం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : బెలుగుప్ప మండలంలోని కాలువపల్లి మరియు కోనపల్లి గ్రామాల్లో ఉద్యాన శాఖ ఏపీ ఎంఐ సంబంధించి రాష్ట్రస్థాయి బృందం చీని తోటల్లో శుక్రవారం పర్యటించడం జరిగింది. చిని తోటలను పరిశీలించిన అధికారులు అక్కడక్కడ వేరు కుళ్ళు, ఎండు తెగులు సోకిందని గుర్తించారు. బెట్ట పరిస్థితులు ఉన్న నేపథ్యంలో నీరు తక్కువగా ఉన్న ప్రాంతాల్లో తప్పనిసరిగా ఆర్గానిక్ మల్చింగ్ విధానం పాటించాలని అన్నారు. మరియు ట్రైకోడెర్మా వీరిడే సూడోమోనాస్ క్లోరోసిస్ లాంటి తక్కువకు లభించే జీవ నియంత్రణ ఎరువులు, మందులు అలాగే చెట్టు మొదలుకు బోడో పేస్టు పట్టించడం, జనుము, జీలుగా, పిల్లి పెసర లాంటి వాటితో పచ్చి రొట్టె పైర్ల ద్వారా భూసారం పెంచుకుంటే చాలా వరకు చీడపీడలు సమర్ధవంతంగా నివారించు కోవచ్చని అవగాహన కల్పించారు. తరువాత ఎం వెంకటం పల్లి లోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ని అధికారులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ ఓఎస్డి, ఎపిఎంఐపి డి రమేష్, అజయ్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ విజయవాడ, అలెన్ మాథ్యూ, పిఎంఎఫ్ఎంఇ డిస్టిక్ ఇన్చార్జ్ అనంతపూర్, శంకర్ నాయక్ ఏఎఫ్ ఎకాలజీ, ఎం కృష్ణ తేజ, ఉద్యాన అధికారి కళ్యాణదుర్గం, బెలుగుప్ప, కోనంపల్లి, కాలువపల్లి ఆర్బికే సిబ్బంది మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

## పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

### పీ.డీ.ఎస్.యూ మల్లెల ప్రసాద్



**కనేకల్లు, మేజర్ న్యూస్** : పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం మల్లెల ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల మార్చి 18వ తేది నుంచి పదవ తేదీ పరీక్షలు ప్రారంభం అవుతున్న సందర్భంగా పీజుల పేరుతో హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న కళాశాలపై విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రైవేట్, కార్పొరేట్ కొన్ని కళాశాలలో విద్యార్థులకు పీజుల పేరుతో హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. అలాంటి ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలపై వెంటనే విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. పరీక్ష కేంద్రాల్లో త్రాగునీరు, ఫ్యాన్లు, ఫర్నిచర్ ఉండేలా చూడాలన్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కేంద్రాల దగ్గర వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, విద్యార్థులు రవాణా శాఖ వల్ల ఇబ్బంది పడకుండా ఆర్టీసీ అధికారులు స్పందించి విద్యార్థులకు సౌకర్యం సమయానికి బస్సు ఏర్పాటు చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పామిడిలో ఇంటింటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్** : గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని పామిడి పట్టణంలో ఉన్న నాలుగో వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో ఇంటింటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని శుక్రవారం వైఎస్ఆర్సిపి నాయకులు చెన్నకేశవరెడ్డి, వార్డు కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి నేతృత్వంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న జాతరకు 20వేల విరాళాన్ని అందజేశారు. నాలుగో వార్డ్ పరిధిలో ఐదు కోట్ల వరకు నిధులను కేటాయించి అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేసినట్లు వారు వివరించారు. సీసీ రోడ్ల నిర్మాణం నీటి సౌకర్యాలను ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యంతంగా చేసినట్లు తెలియజేశారు. ప్రత్యేకంగా నాగుల కట్టను ఏర్పాటు చేసి పూజలు జరిగే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ ఇన్చార్జ్ ఈశ్వర్ రెడ్డి, సూరి, జనార్ధన రెడ్డి, మీసాల రామచంద్ర, మహేశ్వర్ రెడ్డి, వెంకట రాముడు, నగేష్, శివ రాజు యాదవ్, పకీరప్ప, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి కోసం లక్ష రూపాయలు విరాళం

**అనంతపురం, మేజర్ న్యూస్** : మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం టిడిపి పార్టీలో చేరిన సంగతి అందరికీ తెలిసినదే. గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయాలని ఉద్దేశంతోనే నియోజకవర్గంలో కార్యకర్తలను కలిసేందుకు శుక్రవారం నందమూరి తారక రామారావు విగ్రహానికి, డాక్టర్ బి బాబాసాహెబ్ అంబేద్కర్, వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి, జై ఎన్టీఆర్ జై జై ఎన్టీఆర్ చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకుంటూ నాయకుల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి బుల్లు శ్రీనివాసులు రెడ్డి, సుంకప్ప, నల్లబోతుల శ్రీనివాసులు ఇంటి వెళ్లి ఆప్యాయంగా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గుమ్మనూరు జయరాములు బలపరుస్తున్నందున మీరు కచ్చితంగా సహాయం చేయాలన్నారు. అందులో భాగంగానే పామిడి పట్టణంలో 13వ వార్డులో ఉన్నటువంటి కోట ఆంజనేయ స్వామిని దర్శించుకుని ఆలయ



కమిటీ వారు విరాళం ఇవ్వాలని అడిగిన వెంటనే జయరాం సోదరులు శ్రీనివాసులు, నారాయణమూర్తి, నారాయణ లక్ష రూపాయలు విరాళం అందించారు. అనంతరం గుమ్ములూరు సోదరులు మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తుందని మనమందరం కలిసికట్టుగా పనిచేస్తే గుమ్మనూరు బ్రదర్స్ పై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చంద్రబాబు నాయుడుకి గత చరిత్రను తిరగరాసి అధికారంలోకి రావడం ఖాయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్ర ఆచారి, సుంకిరెడ్డి, ఓబులేష్, రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి మాతృ వందన యోజన

### పథకంను సద్వినియోగం చేసుకోండి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవీ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం మార్చి 16 వ తారీకు నుంచి మార్చి 31 వ తారీకు వరకు నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ పథకం మొదట గర్భం దాల్చిన వారికి 5000 రూపాయలు రెండు విడతల్లో మరియు రెండవ కాన్పులో అమ్మాయి జన్మించినట్లయితే 6000 రూపాయలు నేరుగా అర్హులైన లబ్దిదారుల బ్యాంకు ఖాతా లో జమ చేస్తారు. కావున అర్హులైన లబ్ధిదారులు మీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకంకు నమోదు చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమం గురించి వైద్య ఆరోగ్య సిబ్బంది లబ్ధిదారులకు అవగాహన కల్పించి 100% లబ్ధిదారులకు లబ్ధి చేకూరేల చేయాలని ఆదేశించారు.

## జర్నలిస్ట్ సమస్యలపై పోరాడుతాం

**- జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర యాదవ్, ఉపాధ్యక్షుడు జోగి రెడ్డి**



**యాడికి, మేజర్ న్యూస్** : యాడికి మండలంలోని వర్కింగ్ జర్నలిస్ట్ సమస్యలపై పోరాటం సాగిస్తామని జర్నలిస్టులు అసోసియేషన్స్ ఆంధ్ర ప్రదేశ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు జోగి రెడ్డి అన్నారు. అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కమిటీ పిలుపుమేరకు పుట్టపర్తి అనంతపురం యాడికిలో జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్థానిక బోగిలింగేశ్వర స్వామి దేవాలయంలో విలేకరులతో సమావేశం నిర్వహించి వివిధ సభ్యత్వం నిర్వహించారు. 20మంది వివిధ పత్రికల్లో పని చేస్తున్న విలేకరులు సభ్యత్వ నమోదు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల విలేకరులపై దాడులు నిర్వహించడం వారికి భద్రత కరువైందని వారన్నారు. ఈ కార్యక్రమంలో గురు ప్రసాద్, రఘు రెడ్డి, రామచంద్రారెడ్డి, బండారు బాలకృష్ణ, సర్మాస్‌వలి, రహంతుల్లా, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, సాధిక్ వలి, గుండా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**యాడికి, మేజర్ న్యూస్** : యాడికి మండలం కేంద్రం లోని కమలపాడు రోడ్డులో ఉన్న వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన స్థానిక పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న ఈటె జాన్ తన తండ్రి అచ్చన్న రెండో వర్ధంతి సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యువకుడికి తీవ్ర గాయాలు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : నగరంలోని డిమార్ట్ సమీపంలో ద్విచక్ర వాహనం బొలెరో ఢీకొన్న సంఘటనలో యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని కొట్టాలపల్లి గ్రామానికి చెందిన సునీల్ తన సోదరి సుమిత్ర ఇంటర్మీడియట్ పరీక్షలను పూర్తిచేసుకుని తిరిగి గ్రామానికి వెళ్లేందుకు తన స్నేహితుడు భాస్కర్ తో కలిసి వెళ్ళాడు. తన సోదరీ లగేజ్ తో సునీల్ వెళ్తుండగా, సోదరి భాస్కర్లు మరో ద్విచక్ర వాహనంలో వెళ్తున్నారు. దీంతో ఒక్కసారిగా సునీల్ వెళ్తున్న ద్విచక్ర వాహనం బొలెరో ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన సునీల్ ను హుటా హుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అయితే అతని పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలియజేశారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## షికారీలు ఇంటి పట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేసుకోవాలని, ఏదైనా సమస్య వస్తే ఆ కమిటీ వారు అధికారుల దృష్టికి సమస్యను తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. పిల్లల కోసం ఉదయం, సాయంత్రం ట్యూషన్లను కొంతమంది దాతలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. కొంతమంది దాతలు 10 లక్షల రూపాయలను కమ్యూనిటీ కేంద్రం నిర్మించేందుకు విరాళం ఇవ్వడం జరిగిందని, శోభ టెక్స్టైల్స్, బొమ్మన బ్రదర్స్, రాజేంద్ర హ్యాండ్లూమ్స్, అలంకార్ డ్రెస్సెస్, పద్మ గార్మెంట్స్, తదితరులు పనులు కల్పించేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆర్డిటి వారు ఇంటి నిర్మాణంలో తాము సహకారం అందిస్తామన్నారు. ఆర్డిటి వారు పిల్లలకు టెన్నిస్ కోచింగ్ కూడా నేర్పించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో షికారీలు పాల్గొన్నారు.

## నరసాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2

**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సుబ్బరాజు, ఈఓఆర్డి మాధవరెడ్డి, డాక్టర్ కార్తీక్ రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ రిషికేష్, డాక్టర్ హర్ష, డాక్టర్ లోకేష్, పంచాయతీ సెక్రెటరీ శ్రీరాములు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం కార్యక్రమాన్ని చేపట్టిందని, వైద్యుల సలహాలను పాటించి, ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు రాష్ట్రప్రభుత్వం వైద్యానికి, ఎంతోప్రాధాన్యమి స్తోంద న్నారు. అనంతరం డాక్టర్ రిషికేష్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో వచ్చిన అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చామని అనారోగ్యంతో ఉన్న వారికి మందులు ఉచితంగా అందించడం జరిగిందని ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## మీ ఆడబిడ్డగా ముందుకు వచ్చా ,ఆదరించండి .. బండారు శ్రావణిశ్రీ

### చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం.. ముంటిమడుగు కేశవరెడ్డి

### కల్లూరు గ్రామంలో ఎన్నికల ఆత్మీయ సమావేశం



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎగువపల్లి వద్ద వై ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఎన్నికల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ , దిసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి అల్లం నరస నాయుడు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చంద్రబాబు అధికారంలోకి రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. టీడీపీకి అధికారంలోకి వచ్చిన తరు వాత మహిళలకు అందించే పథకాల గురించి వి వరించారు. టీడీపీ–జనసేన కూటమిగా ఎన్నికలబ రిలో ఉన్నాయని, అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. శింగనమల నియోజకవర్గం అభివృద్ధిలో శరవేగంగా ముందుకు వెళ్తుం దన్నారు. కూటమి అభ్యర్థిగా పోటీలో ఉన్న తనను దీవించాలని కోరారు.మీ ఉత్సాహం ఆకాశమంత ఎత్తుగా ఉంది . మీ ఆనందాన్ని చూస్తుంటే నాకు చాలా ఆనందంగా ఉంది . మనం గెలుస్తున్నాం అనడానికి ఇదే నిదర్శనం అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల విశాలాక్షి, రామలింగారెడ్డి మండల కన్వీనర్ బోలె పాండు, బాలకృష్ణ, చల్లా నాగరాజ, సామల మధు, చంద్రశేఖర్, గుత్తా హరి , నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పురోభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం రావాలి

మొదటి పేజీ తరువాయి



అనేక సంక్షేమ పథకాలను మహిళల కోసమే ఏర్పాటు చేశారని తెలిపారు. మహిళాభ్యున్నతి కోసం చంద్రబాబు తీసుకొస్తున్న సూపర్ సిక్స్ పథకాలు వారి ఆర్థిక పురోభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఆనాడు అన్న ఎన్టీఆర్ మహిళలకు ప్రత్యేకంగా రిజర్వేషన్ను అందించి వారికి ఉన్నత స్థానాన్ని కల్పించారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం చంద్రబాబు తీసుకువచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. నేటి సమాజంలో మహిళా శక్తి ఎంతో ఉన్నతమైనదని దీంతో ప్రత్యేకంగా వారితో సమావేశాన్ని ఏర్పాటు చేయడం గర్వకా రణమని కొనియాడారు. మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని వారికి తగిన ప్రోత్సాహం అందితే మరింత ఉన్నత స్థాయికి చేరుకునేందుకు అవకాశం ఉంటుం దన్నారు. వారికి అత్యున్నతమైన స్థానాన్ని తెలుగుదేశం పార్టీ కల్పిస్తోందన్నారు. ప్రజా వేదికను ఏర్పాటు చేసి మహిళా పక్షపాతిగా ఎల్లప్పుడూ మహిళల కోసం దీనిని ఏర్పాటు చేశామన్నారు. వారికి ఎలాంటి అవసరం ఉన్న ప్రజావేదికలో సంప్రదిం చవచ్చు అని తెలిపారు. మహిళల కోసం ఏర్పాటుచేసిన ఇంత పెద్ద కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్క మహిళా మణులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదల ఆరోగ్యానికి వైయస్సార్ ప్రభుత్వం అండ

మొదటి పేజీ తరువాయి

బాధితుల ఇంటి వద్ద కు వెళ్లి పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదా రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం స్వాధీనం

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమలాపురం గ్రామ సమీపంలో పోలీస్ సిబ్బందితో కలిసి రైల్వే బ్రిడ్జ్ వద్ద కర్ణాటక మద్యం తరలిస్తున్న బొమ్మనహాల్ మండలం కొలగన హళ్లి గ్రామానికి చెందిన ఇద్దరు బాలురులను ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పట్టుకున్నారు. అనంతరం వారి వద్ద నుండి 384 టెట్రా ప్యాకెట్లు మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు. ఇందులో సిబ్బంది రామాంజనేయులు, నాగరాజు, సురేష్ బాబు, కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజల్లో భరోసా కల్పించేందుకు కేంద్ర సాయుధ బలగాలచే కవాతు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** త్వరలో రాష్ట్రంలో జరుగునున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నందుకు ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో భాగంగా శుక్రవారం బెలుగుప్ప పట్టణంలో అన్ని ప్రధాన వీధులలో కేంద్ర సాయుధ బలగాలచే కవాత్తు నిర్వహించామని ఎస్సై శివ తెలియజేశారు. ప్రజలందరూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని, శాంత భద్రతలకు విఘాతము కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను ఎస్ఐ శివ కోరారు. వచ్చిన కేంద్ర సాయుధ బలగాలకు విద్యార్థులు డ్రమ్స్ తో పూలు చెల్లుకుంటూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం త్వరలోనే రాబోతోంది

మొదటి పేజీ తరువాయి

జరుగుతుందనిమాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్త పల్లి మండలం ప్యాదిండి పంచాయతీలోని గొల్లవాండ్లపల్లి, నామా ల గ్రామాలలో జనసేన, తెదేపా నాయకులతో కలసి బాబు సూపర్ – 6, శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన పరిటాల సునీతకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో, బాణసంచా కాలుస్తూ, డప్పులు వాయిస్తూ ఊరేగింపుగా గ్రామానికి ఆహ్వానించారు. స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి ఆమె ఇంటింటికి వెళ్తూ బాబు సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. ఈ పథకాల వలన ఎంత లబ్ది జరుగుతుం దన్నది వివరించే ప్రయత్నం చేశారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు నాయుడు ఈ మేనిఫెస్టోను రూపొందిం చారని అన్నారు. కేవలం ఈ 6 పథకాలే కాకుండా బీసీలకు న్యాయం చేసే విధంగా ఒక డిక్లరేషన్ కూడా విడుదల చేసినట్లు తెలిపారు. 50 ఏళ్లకే 4వేల రూపాయలు పింఛన్ బీసీలకు అందిస్తామని చెప్పారు. మరోవైపు గత ఎన్నికల్లో చెన్నేకొత్తపల్లి మండలంలో వైసీపీకి భారీ విజయాన్నందించారని.. ఈ విషయంలో ప్రజలు ఐదేళ్లుగా బాధపడుతున్నారని అన్నారు. ఒక దౌర్జన్యపరుడుని గెలిపించామన్న ఆవేదనలో వైసిపి నాయకులు కూడా ఉన్నారని అన్నారు. కేవలం అక్రమార్జనలు తప్ప ప్రజల గురించి పట్టించుకున్న పాపాన ప్రకాష్ రెడ్డి పోలేదని విమర్శించారు. ఎమ్మెల్యే తో పాటు ఆయన సోదరులు చేసిన దౌర్జన్యాలకు చెన్నేకొత్తపల్లి ప్రజలు, వైసిపి నాయకులు కూడా విసిగిపోయార



న్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులను ఇబ్బంది పెట్టిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తి ఉండదని ఆమె స్పష్టం చేశారు....

### తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు

రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బాబు సూపర్ –6, శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా గొల్లవాండ్లపల్లి గ్రామంలో పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ పరిటాల సునీత కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి వల్ల ఇబ్బంది పడినవారు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని...అలాంటి వారికి తాము రక్షణగా ఉంటామని ఆమె స్పష్టం చేశారు. మీరు తెలుగుదేశం పార్టీలోకి వస్తే బలం మరింత పెరుగుతుందని.. ఒకవేళ మీరు రాకపోయినా మీకు మాత్రం మేము ఎప్పటికీ అండగానే ఉంటామని ఆమె స్పష్టం చేశారు. అయితే ప్రకాష్ రెడ్డి లాంటి వ్యక్తులను నియోజకవర్గంలో నుంచి సాగనంపాలంటే ప్రతి ఒక్కరు ముందుకు రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పార్టీలోకి చేరిన వారిలో యాదవ రాజమ్మ, పోతలయ్య, శివకుమార్, భాస్కర్, ప్రవీణ్, గంగాధర్, కేశవ, సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

## 17న గ్రూప్-1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి

33 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను నియమిం చినట్లు పేర్కొన్నారు. ఎక్కడా చిన్న తప్పు జరగకుండా పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాల న్నారు. పరీక్ష కేంద్రాలలో వెలుతురు, సీటింగ్ ఏర్పాటు చేయాలని, తాగునీరు ఉన్నాయా లేదా అనేది చూసుకోవాల న్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలన్నారు. కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. పరీక్షలను విజయవం తంగా నిర్వహించేందుకు అన్ని విధాలా ఏర్పాట్లు చేయాలన్నారు. డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రూప్ – 1 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రూప్ – 1 పరీక్షల కోసం అన్ని పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలు ఇన్స్టాల్ చేయడం జరిగిందని, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతా యన్నారు. ఇన్విజిలేటర్లు రాంగ్ బబ్లింగ్ జరగకుండా ముందుగానే తెలియజేయాలన్నారు. పరీక్షకు ఎలాంటి సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావా లన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, ఎస్డిసిలు శంకరయ్య, ఆనంద్, డీపీఓ ప్రభాకర్ రావు, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథ రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, కలెక్టరేట్ ఏఓ అంజన్ బాబు, డిఎల్డిఓ ఓబులమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజశేఖర్, మెప్మా పిడి విజయలక్ష్మి, పురావస్తు శాఖ ఎడి డా.వి.రజిత, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా 'ఉమ్మడి గృహ సందర్శనలు'

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండల పరిధిలోని



కసాపురం –3 కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవంలో భాగంగా ఉమ్మడి గృహ సందర్శనలు, ఆరోగ్య పరీక్ష శిబిరాలను సిడిపిఓ ఎన్ ఢిల్లీశ్వరి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎన్ఎం, ఆశా, ఎడబ్ల్యుడబ్ల్యు హెల్త్ సబ్ కమిటీ సభ్యులు మరియు విఓలు, గర్భిణీ, పాలిచ్చే తల్లులు పాల్గొన్నారు. అనంతరం 7నెలల నుండి 24నెలలు పిల్లలు ఎస్ఎఎం, ఎంఎఎం మరియు ఎస్యు డబ్ల్యు పిల్లలు, అధిక ప్రమాదం రక్తహీనత ఉన్న గర్భిణీ స్త్రీలను గమనించడం, ఆచరణలు, సందర్శనల సమయంలో వాలంటీర్లు మరియు ఎస్హెచ్జి భాగస్వామ్యాన్ని నిర్ధారించారు. సభ్యులు సందర్శన సమయంలో ప్రీస్కూల్లో తల్లిదండ్రులు ప్రమేయం యొక్క ప్రాముఖ్యతను విద్యను కూడా వివరించామన్నారు. అలాగే ఆరోగ్య పరీక్ష శిబిరాల్లో భాగంగా గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లుల కోసం హెల్త్ క్యాంపులను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం లో ప్రియాంక, మౌనిక, యశోద, విజయలక్ష్మి, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా

## వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు నిరుపేదలకు జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్స వం సందర్భంగా జనసేన శ్రేణుల తో కలిసి వాసగిరి మణికంఠ ముఖ్యఅతిథిగా రాయదుర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ మంజునాథ గౌడ చేతుల మీదుగా అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదవాడి ఆకలి మంటల్లో నుండి పుట్టిన నిస్వార్థమైన పార్టీ జనసేన పార్టీ అని, గొప్ప ఆశయాలు, సిద్ధాంతాలతో కొణిదెల పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించి నవ సమాజ స్థాపనకు ఎంతో కృషి చేస్తున్నారని, సామాన్యుల పక్షాన నిలుస్తూ తన అద్భుతమైనటువంటి పోరాటపటముతో ఎన్నో ప్రజా సమస్యలన్నీ తీరుస్తూ ముఖ్యంగా యువతను రాజకీయాల వైపు ఆకర్షితుల్ని చేసి, సామాజిక బాధ్యతతో నడవడంలో ముఖ్య పాత్ర వహిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వాన్ని బలపరచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ ముందుకు వెళ్తామని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, సీనియర్ నాయకులు ఆటో రామకృష్ణ, గాజుల రాఘవేంద్ర, కసాపురం నందా, కత్తుల వీధి అంజి, అఖిల్ రాయల్, రమేష్ రాజ్, అమర్, మంజునాథ్, ఆటో కృష్ణ, సూరి, పరశురాం, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో వివేకానంద స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డులో ఉన్న వివేకానంద హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలు కౌశిక్ కార్తికేయ కుమార్ మంచి మార్పులు



సాధించినందుకు విద్యార్థులకు శుక్రవారం పాఠశాల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ కాశప్ప, ఉపాధ్యాయులు కరస్పాండెడ్ రంగారెడ్డి విద్యార్థులను అభినందించారు.



## డాక్టర్ వై.యస్.ఆర్.హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మెట్టు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం కణేకల్ మండలం కలేకుర్తి గ్రామంలో డాక్టర్ వై. యస్. ఆర్. హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంచలనమైన పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలను అందించి ప్రజలలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారని రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజ ప్రతినిధులు, వైసీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనన అవయవ లోపాల అవగాహన మాసోత్సవం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ పుట్టుకతో వచ్చు లోపాల అవగాహన మాసోత్సవం సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం లో భాగంగా జిల్లా త్వరిత చికిత్స కేంద్రం అనంతపురం నందు ఈరోజు జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ .కె .వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన వంకర పాదాల లోపంతో పుట్టిన బాల బాలికలకు మరియు వారి తల్లిదండ్రులకు పుట్టుకతో వచ్చు లోపాలపై అవగాహన కల్పిస్తూ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వ సర్వజన ఆసుపత్రిలోని ఎముకలు మరియు కీళ్ల విభాగం నుండి ఆచార్యులు డాక్టర్ ఆత్మారాం హెచ్ ఓ డి వారు మరియు సహ ఆచార్యులు డాక్టర్ మహమ్మద్ గౌస్ మరియు స్వాంతన గారు ఈ కార్యక్రమానికి విచ్చేసి తదుపరి చికిత్సల గురించి వివరించడమైనది .తదుపరి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ పుట్టుకతో వచ్చు శారీరిక లోపాలు గల పిల్లలకు ఈ జిల్లా త్వరిత చికిత్స కేంద్రం నందు ఉచిత ట్రీట్మెంట్ ,రిహాబిలిటేషన్ మరియు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. సర్వజన ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ .కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ని ఈ డి .ఈ .ఐ .సి ద్వారా వంకర పాదాలు గల 50 మంది పిల్లలకు పిండి కట్టు మరియు కొన్ని సహాయ పరికరాలు ద్వారా పాదాలను త్వరితంగా సాధారణ స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. అలాగే డాక్టర్ ఆత్మరాం మాట్లాడుతూ మా విభాగం నుంచి నాతోటి వైద్యులు నిరంతరం సమన్వయం పాటిస్తూ ఈ వంకర పాదాలతో పుట్టిన పిల్లలకి చక్కగా చికిత్సలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్యులు శ్రీవిద్య, ఫిజియోథెరపిస్టు ధరీష, మేనేజర్ రజిత మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సాయి ట్రస్టు వారు ఉచిత భోజన సదుపాయం కల్పించారు.

## టీడీపీలో చేరిన మాజీ కౌన్సిలర్



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోడె నాగరాజు శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు ఇచ్చిందని, జగన్మోహన్ రెడ్డి కార్పొరేషన్ లను నిర్వీర్యం చేసిందని, స్థానికంగా సురేంద్ర బాబు గారు అయితే కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతోనే టీడీపీ లో చేరినట్లు నాగరాజు తెలిపారు.

## గ్రామ సచివాలయం డాక్టర్ వై యస్ ఆర్ హెల్త్ క్లినిక్, డాక్టర్ వై యస్ ఆర్, రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మెట్టు





**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూరు గ్రామం లో లిగ్రామ సచివాలయం డాక్టర్ వై యస్ ఆర్ హెల్త్ క్లినిక్, డాక్టర్ వై యస్ ఆర్ రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలు విలేజ్ హెల్త్ క్లినిక్ల ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలియజేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విత్తనాలు రైతులకు ఉపయోగపడే విధంగా వాటిని తీర్చి దిద్దిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికి దక్కుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విద్యా వైద్యానికి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ ప్రతి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఇంటి వద్దకే వైద్యాన్ని అందించిన గొప్ప మహనీయుడు వైయస్ జగన్ అని తెలిపారు. ఆయన చేస్తున్న పాలనతో ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాయదుర్గం ఎమ్మెల్యేగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజ ప్రతినిధులు, వైసీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీచ రాజకీయాలకు ప్రతీక తోపుదుర్తి కుటుంబం



- ఎన్నికల్లో ఎదుర్కోలేక కుట్రలు
- ఎన్నికల్లో విజయమే తమ ప్రధాన లక్ష్యం
- ఎన్నికల వేళ వైసీపీ హత్యలకు కుట్ర
- గ్రామాల్లో భయానక వాతావరణం సృష్టించాలనుకున్నారు
- నాగసముద్రం గ్రామ సంఘటనే ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ
- ఎస్ఐ, సిఐ సహకారంతోనే అమర్నాథ్ రెడ్డి హత్య చేసేందుకు వచ్చారు
- జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవాలి.. లేదంటే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తా
- కోడ్ వస్తోంది.. ఎవరూ భయపడవద్దన్న.. మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

ఎన్నికల వేళ వైసీపీ నాయకులకు హత్యలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామంలో జరిగిన సంఘటనేనని అన్నారు. గురువారం సాయంత్రం గ్రామంలో చిన్నపాటి ఫ్లెక్సీ వివాదం తలెత్తగా.. గ్రామపెద్దల జోక్యంతో వివాదం సద్దుమణిగింది. అయితే రాత్రి 9గంటల సమయంలో దండు ఓబిలేసు ఇంటి వద్దకు కనగానపల్లి మండల వైసీపీ నేత, ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ముఖ్య అనుచరుడు రెండు స్కార్పియో వాహనాల్లో 11మందితో కలసి వచ్చారు. ఓబిలేసును బయటకు రారా అంటూ అరవడంతో గ్రామస్థులంతా చుట్టుముట్టారు. ఆగ్రహించిన గ్రామస్థులు వారిపై తిరుగుబాటు చేశారు. దీంతో వారు అక్కడి నుంచి వెళ్లారు. ఈ సంఘటనపై ఓబిలేసు మాట్లాడుతూ అమర్నాథ్ రెడ్డి వచ్చే కొద్ది సమయానికి ముందు ఎస్ఐ తనకు ఫోన్ చేసి గ్రామంలో ఎవరూ భయట ఉండవద్దని.. మీ ఇంటి వద్ద కూడా ఉండకూడదని చెప్పారన్నారు. అందుకే తాను అందర్నీ ఇళ్లకు పంపించానన్నారు. నేను ఒంటరిగా ఇంట్లో ఉన్నానని తెలుసుకున్న తర్వాత అమర్నాథ్ రెడ్డి వాహనాల్లో వచ్చారని.. ఆ సమయంలో ఎస్ఐ కూడా గ్రామంలో ఎవర్నీ బయటకు రాకుండా చేశారన్నారు. గ్రామస్థులు తిరగబడటంతో వారిని అక్కడి నుంచి ఎస్ఐ పంపించారని.. అదే సమయంలో సీఐ కూడా గ్రామానికి వచ్చారన్నారు. ఇదంతా ఒక పక్కా పథకం ప్రకారం జరిగిందని ఆరోపించారు....

### ఎన్నికల్లో భయపట్టేందుకే ఈ హత్య కుట్రలు

గ్రామంలో చిన్నపాటి వివాదం జరిగితే.. అసలు పక్క మండలానికి చెందిన అమర్నాథ్ రెడ్డి రాత్రి వేళ నాగసముద్రం ఎందుకొచ్చారని పరిటాల సునీత ప్రశ్నించారు. గురువారం రాత్రి జరిగిన సంఘటన విషయం తెలుసుకున్న సునీత.. గ్రామానికి వెళ్లి అందర్నీ పరామర్శించారు. అధైర్య పడవద్దని ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు వస్తున్నాయని గ్రామాల్లో అందర్నీ భయపెట్టాలని చూస్తున్నారన్నారు. గ్రామస్థులు అడ్డుకోకపోయి ఉంటే ఓబిలేసును చంపేసిండే వారేమోనని అన్నారు. మహిళల్ని కూడా దూషించారని.. గ్రామస్థులంతా రాత్రి నిద్ర లేకుండా గడిపారన్నారు. పైగా ఎస్ఐ, సీఐ దగ్గరుండి వారిని పంపించినట్టు గ్రామస్థులు చెబుతున్నారన్నారు. ఇవాళో రేపో ఎన్నికల కోడ్ వస్తుందని.. ఇప్పుడు కూడా మీరు వైసీపీ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం సరికాదన్నారు. దీనిపై జిల్లా ఎస్పీ వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఎన్నికల కమిషన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామన్నారు. ఎన్నికల సమయంలో ఇలాంటి బెదిరింపులకు ఎవరూ భయపడవద్దని.. పోలీసులు ఇలా వారికి వత్తాసు పలుకితే మా వైపు నుంచి ప్రతిఘటన చూస్తారని సునీత హెచ్చరించారు.







## కని విని ఎరుగని రీతిలో ఇఫ్తార్ విందు

మొదటి పేజీ తరువాయి

జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్ మాసం అని ఎంతో కఠోర దీక్షతో ఉపవాసం ఉన్నవారికి ప్రత్యేకంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం చాలా శుభ పరిణామం అని ఆయన కొనియాడారు. రంజాన్ మాసంలో చేసే ప్రతి పుణ్యకార్యం ఎంతో గొప్పదని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఉపవాస దీక్ష పరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ఆయన దగ్గరుండి చేశారు. ఈ సందర్భంగా ఆయనకు ముస్లింలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముస్లిం మైనారిటీలు అండగా ఉంటామని ఆయనకు హామీ ఇచ్చారు.

# జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్‌గా వి.రామచంద్ర రెడ్డి

## - నియామక ఉత్తర్వులను అందజేసిన వ్యవసాయ శాఖ జెడి



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ గా వి.రామచంద్ర రెడ్డి నియమితులయ్యారు. జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశాల మేరకు నార్పల మండలం దగ్గుమర్రి గ్రామానికి చెందిన వి.రామచంద్ర రెడ్డిని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గా నియమించడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ కాపీని ఇవ్వడం జరిగిందన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వి.రామచంద్ర రెడ్డికి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ గా నియమిస్తూ ప్రొసీడింగ్ కాపీని జిల్లా వ్యవసాయ శాఖ జెడి అందించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ వి.రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ గా తనను నియమించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి : ఎస్ఓ



నల్లమాడ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు రానున్న విద్యా సంవత్సరానికి మండల కేంద్రంలోని కేజీబీవీలో ప్రవేశాల కొరకు అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసు కోవాలని కేజీబీవీ ఎస్ఓ రమాదేవి తెలిపారు. ఆరవ తరగతి, ఇంటర్మీ డియట్ తరగతుల్లో ప్రవేశాలకు, వీటితో పాటు 7, 8, 9 తర గతిలో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ నెల 12 నుండి దరఖాస్తులు స్వీకరణ చేపట్టినట్లు ఆమె తెలిపారు. అర్హత ఆసక్తి ఉన్న బాలికలు ఆన్లైన్ ద్వారా తమ దరఖాస్తులు నమోదు చేసుకోవాలన్నారు. అనాథలు బడి బయట కు చిన్నారులు డ్రాప్స్ పేద ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ బాలి కలు దరఖాస్తు చేసుకో వచ్చున్నారు.

# పేదవారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉచిత వైద్య శిబిరాలు...

## - రాయలసీమ బలిజ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు తొండపునాటి రమేష్



అనంతపురం, మేజర్ న్యూస్ : పేదవారి జీవితాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు రాయలసీమ బలిజ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్ తెలిపారు. అనంతనగరంలో పేదలు ఎక్కువగా ఉన్న మున్నా నగర్ బోయగిరి అంబేద్కర్ కాలనీలో ప్రజల కోసం పలు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా ఇదివరకే నిర్వహించిన కంటి పరీక్ష శిబిరంలో ఎంపికైన 73 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఇంతకుముందు గుండె జబ్బుకు సంబంధించి ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని, వచ్చే నెలలో వినికిడికి సంబంధించిన వైద్య శిబిరం నిర్వహిస్తామని రమేష్ రాయల్ పేర్కొన్నారు. కంటి అద్దాలు తీసుకున్న పలువురు రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బోయ రవి, సుధాకర్, సుదర్శన్, వినోద్, రేవంత్ దినేష్ వేణు, నాని, మల్లి, బాబావలి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పాటుపడదాం : జేసీ ప్రభాకర్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. పట్టణంలోని మెయిన్ బజార్ మీదుగా ఆంజనేయ స్వామి సర్కిల్ వరకు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించి అభివృద్ధి కి పాటుపడుదాం అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను నిరుపేద కూలిని.. ఐనా ధనానికి ఆశపడే వ్యక్తిని కాను..

## - ఎమ్మెల్యేగా సగం జీతం వాలంటీర్ల సంక్షేమ నిధికే చెల్లిస్తా



అగళి మేజర్ న్యూస్: నేను ఉపాధి హామీ కూలి పనికెళ్ళానని, సంఘం అనిమేటర్ గా ఐదేళ్లు పనిచేశానని,ప్రైవేటు టీచర్ గాను పనిచేశానని, ప్రజల సమస్యలపై పైసా తీసుకోకుండా అర్జీలు రాసే వాడినని, గ్రామంలోని సమస్యలను కలెక్టర్ల దృష్టికి అర్జీల రూపంలో తీసుకెళ్లి పరిష్కరిస్తూ గ్రామాభివృద్ధికి తోడ్పాటునందిస్తూ, ఇందిరమ్మ గృహంలో నేను నా తల్లి ఇప్పటికీ నివాసం ఉంటున్నామ ని, రోజువారి కూలీ పనికి వెళుతూ జీవనం సాగిస్తూ ఉండే వాడినని ఇంతలో జగన్మోహన్ రెడ్డి పుణ్యమా అని అదృష్టవశాత్తు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడా నికి నాకు ఒక అవకాశం ఇచ్చారని, వాలంటీర్లు సైనికుల్లా పనిచేసే నన్ను అసెంబ్లీకి పంపించినట్లయితే సగం జీతం వాలంటీర్ల సంక్షేమం నిధికే అందజేస్తానని మడకశిర వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప సభాముఖంగా ప్రకటించారు అగళి ఎంపీడీవో కార్యాల యం ఆవరణం ముందు వైఎస్ఆర్సిపి బూత్ కమిటీ కన్వీనర్లతో మేము సిద్ధం మా బూతు సిద్ధం సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఈర లక్కప్ప వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ వాలంటీర్లకు కేటాయించిన 50 ఇళ్లకు ప్రజాప్రతి నిధులను వెంట తీసుకెళ్లి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ మనం జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, పథకాల గురించి వివరిస్తూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అగళి మండలం నుంచి వైఎస్ఆర్సిపి కి మంచి మెజార్టీని ఇచ్చి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈరలక్కప్ప అయిన నన్ను, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మకు రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి అఖండ మెజారిటీతో గెలిపించాలని వాలంటీర్లను ఆయన కోరారు. తెలుగుదేశం పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలను ఇచ్చి మభ్య పెట్టాలని ప్రయత్నం చేస్తున్న ది నని అన్నారు. ఈ విషయమై వాలంటీర్లు గృహసారతులు ప్రజల్లోకి వెళ్లి ధైర్యంగా తమ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చిందని చెప్పాలని ఈరలకప్ప కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప,అబ్జర్వర్ ప్రసాద్ రెడ్డి,హెచ్ బి నరసే గౌడ్, జిబి శివకుమార్, అనంతరాజు,నళిని,రవిశేఖర్ రెడ్డి, హల్కూర్ కాంత్ రాజు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించుకుందాం..

## - సరిహద్దు కర్నాటక పోలీసు అధికారులుతో ఆత్మీయ సమావేశం - డిఎస్పి బాజి జాన్ సైదా హితవు



**మడకశిర మేజర్ న్యూస్ :** త్వరలో ఆంధ్ర రాష్ట్రంలో జరుగున్న సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు సరిహద్దున వుంటున్న మీరు విధిగా విధినిర్వహణలో స్నేహ పూరిత వాతావరణంలో తమ శాఖాధి కారులకు సహకరించాలని డిఎస్పి బాజి జాన్ సైదా కర్నాటక పోలీసు అధికారులను కోరారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో మడకశిర ప్రాంతం సరిహద్దున ఉంటున్న కర్ణాట క పోలీస్ అధికారులతో సమీ క్షాసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ త్వరలో ఎన్నికల జరుగుతున్న వేళ అవాంఛ నీయ సంఘటన తలెత్తకుండా ముందస్తుగా పరస్పర సహకారంతో సజావుగా ఎన్నికలు జరిగేలా సహక రించాలని కోరారు. ఎన్నికల సమయంలో నగదు ప్రవాహాన్ని, అక్రమ మద్యం తరలింపును, ఓటర్లను ప్రభావితం చేసే తాయులను తరలి రాకుండా ఎక్కడికక్కడ కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని ఈ విషయంలో మీరు సహకరించాలని డి.ఎస్.పి కర్ణాటక పోలీస్ అధికారులను కోరారు. మడకశిర నియోజకవర్గం చిత్రపటాన్ని దృశ్యశ్రవణం ద్వారా మొత్తం సరిహద్దు ప్రాంతాలను వివరించారు. ప్రధాన రోడ్లలో కాకుండా, అక్రమ మార్గాల ప్రాంతాల్లో అక్రమార్కులు చొరబడే అవకాశం ఉంది అన్న విషయంపై కూడా ఇక్కడ ప్రధానంగా చర్చించారు. అలాంటి చోట్ల కర్ణాటక నుండి తరలిరాకుండా నిఘా పెంచాలని అలాంటి పరిస్థితులు ఉన్నప్పుడు తమకు సమాచారం ఇస్తే అప్రమత్తమై కట్టడి చేస్తామని తెలిపారు. ఒకవేళ ఆంధ్ర నుంచి కర్ణాటకలో జరిగే ఎన్నికల నేపథ్యంలోనూ ఇక్కడ నుంచి ఎలాంటి ప్రలోభాలకు గురి చేసే తాయిలాలు ( సామాగ్రి ) తరలిస్తున్న మీకు కూడా సమాచారాన్ని అందించి మిమ్మల్ని కూడా అప్రమత్తం చేస్తామని తద్వారా సరిహద్దు ప్రాంతాల్లో ప్రశాంతమైనటువంటి వాతావరణంలో ఎన్నికలు జరగడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు కోరారు. మడకశిర సిఐలు రాజ్ కుమార్, మార్ మనోహర్, కర్ణాటక శిరా డి.ఎస్.పి శేఖర్, మదిగిరి డిఎస్పి రామచంద్రప్ప, పావుగడ సిఐలు సురేష్ గిరీష్ మధుగిరి సీఐ రవి ఎస్, మడకశిర 4 మండలాల ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమానికి నిలయాలు గ్రామ సచివాలయాలు

## - సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలు ప్రజల సంక్షేమానికి నిలయాలుగా మారాయని రాయదుర్గం నియోజకవర్గం సమన్వయ కర్త మెట్టు గోవిందరెడ్డి అన్నారు. కణేకల్ మండలం కళేకుర్తి గ్రామంలో నూతన గ్రామ డాక్టర్ వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాన్ని మెట్టు గోవిందరెడ్డి ప్రారంభించారు. రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ గ్రామ సచివాలయాల వ్యవస్థతో రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. గత టీడీపీ పరిపాలనలో గ్రామాల్లోని ప్రజలకు పనులు కావాలి అంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగేవారన్నారు. తమ ప్రభుత్వ పరిపాలనలో ఇంటి దగ్గరికే, సచివాలయ వ్యవస్థతతో సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సీఎం జగనన్న సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కె ఉషారాణి, గ్రామ సర్పంచ్ కె భాస్కర్ రెడ్డి, జడ్పీటీసీ పద్మావతి మాజీ ఎంపీపీ రాజ్ గోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, కణేకల్ మండలం కన్వీనర్ చిక్కన్న, వైసీపీ మండల మైనార్టీ కన్వీనర్ రావుఫ్, ఎంపీటీసీ బోయ మరెన్న, వైస్ సర్పంచ్ బోయ రామిరెడ్డి ప్రజాప్రతిని ధులు, మండల నాయ కులు, మండల అధి కారులు, సచివాలయం సిబ్బంది, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 80 కుటుంబాలు వైసీపీలోకి చేరిక ..

తాడిపత్రి మేయర్ న్యూస్: తాడపత్రి మండల పరిధిలో గన్నేవారి పల్లి కాలనీ నందు రజాక్, మైనుద్దీన్, గంగాధర్, గౌస్, కృష్ణా నాయక్ మరి కొంత మంది కలిసి 80 కుటుంబాలు టిడిపి వీడి వైఎస్ఆర్సిపి పార్టీలోకి శుక్రవారం చేరారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి కార్యకర్తలకు వైసీపీ కండు వా కప్పి సాధర్వంగ ఆహ్వానించారు. కార్యక ర్తలకు, నాయకులకు ఎప్పటికీ ఎన్నంటూ ఉంటానని ఆయన తెలిపారు. కార్యకర్తలు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆకర్షితు లై వైఎస్ఆర్సిపి పార్టీలు చేరుతున్నట్లు కార్యకర్తలు తెలిపారు.



# పాండురంగ స్వామి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మిస్తాం

**-ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** సర్వాంగ సుందరీ కరణంగా పాండురంగ స్వామి ఆలయాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాండురంగ స్వామి ఆలయంలో జీర్ణోదారణ పనులను వారు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ. 1.25 కోట్లతో చేపట్టనున్న జీర్ణోదరణ పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ ఆలయం శిథిలావస్థకు చేరడంతో విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి నిధులను విడుదల చేయడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆలయం చుట్టూ గర్భగుడి, గోపురము, శిథిలావస్థకు చేరిన ప్రాంగణము, నూతన ధ్వజస్తంభం, ఉపాలయాలు, కళ్యాణ మండపములను కొత్తగా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. పనులను పూర్తిగా వేద పండితుల సలహా సూచనలు మేరకు చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ ఆలయ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి చొరవ హర్షణీయమని తెలిపారు. తదుపరి భక్తాదులు, పట్టణ ప్రజలు కూడా ఎమ్మెల్యే కేతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమము ఆలయ ఈవో వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులు శ్రీనివాసులు, చింతా కృష్ణయ్య, నాగిరెడ్డి, చిదంబరేశ్వర బాబు, కౌన్సిలర్లు చందామూరి నారాయణరెడ్డి, జెసిబి రమణ, గజ్జల శివ, కడప రంగస్వామి, చింతా ఎల్లయ్య, బూశెట్టి రామకృష్ణ, బడనపల్లి కేశవరెడ్డి, కాచర్ల అంజి, తీర్థాల వెంకటరమణ, కత్తే పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరం

**- ఆర్డీఓ వెంకట శివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాబోవు శాసనసభ ఎన్నికల్లో అందరి సహాయ సహకారాలు ఎంతో అవసరమని, ఇందుకుగాను ఎన్నికల్లో ఉపయోగించే బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి పేట్ ల పై రాజకీయ నాయకులు కూడా పూర్తిగా అవగాహన ఉండాలని ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గుర్తింపు పొందిన వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులతో సాధారణ ఎన్నికలు 2024 ఎన్నికల నిర్వహణ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధివిధానాలపై పాటించాల్సిన పద్ధతులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రభుత్వ అధికారులతో పాటించాల్సిన ఎన్నికల నియమ నిబంధనలు గూర్చి వారు క్షుణ్ణంగా వివరించారు. అనంతరం ఆర్డీవోనే స్వయంగా బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్ పనిచేసే విధానమును ప్రయోగాత్మకంగా చూపించారు. అన్ని రాజకీయ పార్టీ నాయకులకు అర్థవంతంగా అయ్యేవిధంగా పలుమార్లు కూడా వివరించడం జరిగిందని తెలిపారు. తదుపరి రాజకీయ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ ఎన్నికల సామాగ్రి పనిచేసే విధానంపై మాకు శిక్షణ ఇవ్వడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ్ కుమార్, స్థానిక ఎమ్మార్వో రమేష్, డిఏఓ రమేష్ బాబు, నియోజకవర్గ ఎన్నికల ఉపతహసిల్దార్ షణ్ముఖ యాదవ్, వైఎస్సార్సీపీ పార్టీ, టిడిపి పార్టీ, బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీ, సిపిఎం పార్టీలు పాల్గొన్నాయి.

# వైయస్సార్ చేయూతతో మారనున్న అక్క చెల్లెమ్మల భవిత





**-రూ.21కోట్ల8లక్షలు మహిళల ఖాతాలో జమ**

**- మంత్రి ఉషశ్రీచరణ్**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణ పరిధిలోని మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ చేయూత నాలుగో విడత నగదు జమ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు పెనుగొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.వి ఉషాశ్రీచరణ్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా జరగని విధంగా, రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారని అన్నారు. ఈరోజు ఎక్కడా కులం చూడటం లేదు, మతం, ప్రాంతం, వర్గం, చివరికి మీరు ఏ పార్టీ అని కూడా చూడకుండా పార్టీకి ఓటు వేయకపోయినా అర్హత మాత్రమే ప్రమాణికంగా ప్రతి కుటుంబానికి సంక్షేమాన్ని అందించారని అన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా మన సీఎం జగన్మోహన్ రెడ్డి గారు వైఎస్ఆర్ చేయూత, ఆసరా, 0 వడ్డీ, కాపు నేస్తం, విద్యాదివేన, వసతి దీవెన, అమ్మ ఒడి, ఈ బీసీ నేస్తం ఇలా అనేక సంక్షేమ పథకాలు మహిళల కోసమే ప్రవేశపెట్టారని అన్నారు. పెనుకొండ రూరల్ మరియు అర్బన్ రొద్దం, గోరంట్ల మండలాల వ్యాప్తంగా వైఎస్ఆర్ చేయూత ద్వారా 21 కోట్ల 08 లక్షల రూపాయలు ప్రతి అక్క చెల్లెమ్మలకు అందివ్వడం జరిగిందన్నారు. అదే చంద్రబాబు గతంలో దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని, మరొకసారి దొంగ హామీలతో మన ముందుకు వస్తున్నాడని దీనిని ప్రజలందరూ నమ్మవద్దని సూచించారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్న జగన్మోహన్ రెడ్డి గారిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందాం అని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉషాశ్రీచరణ్ గారు మహిళలతో మమేకమై జగనన్న అందించిన సంక్షేమ పథకాల గురించి వారు పొందిన లబ్ధి గురించి వారి మాటల్లో అడిగి తెలుసుకున్న అనంతరం వైయస్సార్ చేయూత మెగా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులైన అక్కా చెల్లెమ్మలు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైంది

**-రాష్టాభివృద్ధి ప్రజా సంక్షేమ పాలన చంద్రబాబుతోనే సాధ్యం**

**-టిడిపి అభ్యర్థి సవితమ్మ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** నాగలూరు పంచాయతీలో ఎన్నికల ప్రచార కార్యక్రమంను సవితమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగులూరు, బండ్లపల్లి టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. నాగులూరు, బండ్లపల్లి గ్రామాలలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ లోకి అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం సవితమ్మ మాట్లాడుతూ జగన్ రాక్షస పాలనను అంతమొందించడానికి మేము సంసిద్ధంగా ఉన్నామని జగన్ సిద్ధం సభలన్నీ అబద్ధపు సభలు అని, మహిళల సాధికారత కోసం ఏర్పాటు చేసిన పొదుపు సంఘాల డబ్బులు కూడా సొంత పార్టీ ప్రయోజనాలకోసం జగన్ వినియోగించు కున్నారని, పేద కుటుంబాలు పండుగ చేసుకునేందుకు గత ప్రభుత్వంలో కానుకలు ఇచ్చేదని వాటిని కూడా రద్దు చేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని, నాగుళూరు పంచాయతీ లో అభివృద్ధి జరిగింది, అంటే అది ఒక్క తెలుగుదేశం పార్టీ అధికారం లో ఉన్నపుడే అని కావున వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించి మళ్లీ ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ఎన్నుకుందామని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గోన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గీతా నగరకు చెందిన శ్రీనివాసులు మృతి చెందారు. ఈ కుటుంబం పేద కుటుంబం కావడంతో భార్య కూతురు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందివ్వాలని తారక్ చేయుట ట్రస్ట్ అధ్యక్షులు రామాంజనేయులు కోరారు. దీంతో ప్రముఖ వ్యాపారవేత్త సంద రాఘవ అడిగిన తక్షణమే వారి సహాయ సహకారాలతో అంతక్రియల నిమిత్తం ఎనిమిది వేల రూపాయలను ఆ కుటుంబానికి తారక్ చేయూత ట్రస్ట్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా తారచయిత ట్రస్ట్ సంధరాఘవా కు కృతజ్ఞతలు తెలియజేశారు. సందా రాఘవ ఎన్నో ఇటువంటి కార్యక్రమాకు చేదోడు, వాదోడుగా ఉంటూ మానవతా విలువలను పెంచుతూ, మంచి మనలను పొందడం మాకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.

## 'వినియోగదారుడా మేలుకో.. నీ హక్కులు తెలుసుకో'

**- కామర్స్ విభాగపు అధ్యాపకురాలు పుష్పావతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి వినియోగదారుడా మేలుకో– నీ హక్కులు తెలుసుకో అప్పుడే తగిన న్యాయం చేకూరుతుందని కామర్స్ విభాగం అధ్యాపకురాలు ఎం. పుష్పావతి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలను విద్యార్థుల నడుమ జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అధ్యాపకురాలు చిట్టెమ్మ అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో 1989 మార్చి 15 నుండి భారత ప్రభుత్వం వినియోగదారుల హక్కుల దినోత్సవం దినోత్సవంను జరపడం సాంప్రదాయంగా మారిందని వారు తెలిపారు. అంతేకాకుండా వినియోగదారులకు ఎలాంటి హక్కులు ఉంటాయి? వస్తువుల నాణ్యత, సామర్థ్యము, స్వచ్ఛత, ధర ప్రమాణాలకు సంబంధించి సమాచారాన్ని అందించి, మార్కెట్లో జరుగుతున్న అన్యాయం గురించి వినియోగదారులు తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ విషయమై విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షమీవుల్ల, గోపాల్ నాయక్, కిరణ్ కుమార్,భువనేశ్వరి, స్వామి, ఆనంద్, సరస్వతి, సౌజన్య లక్ష్మి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గుడిసెలు తొలగించిన అధికారులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నల్లగొండ్రాయన పల్లి క్రాస్ వద్ద ప్రభుత్వ భూమిలో సీపీఐ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెలను రెవెన్యూ అధికారులు తొలగించారు. ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ అంజనాదేవి తెలిపారు. మండల కేంద్రమైన సోమందేపల్లిలోని సర్వే నెంబర్ 701లో కొంత మంది గుడిసెలు ఏర్పాటు చేసినట్లు ఫిర్యాదు రావడంతో వాటిని శుక్రవారం తొలగించినట్లు తెలిపారు. అయితే పేదలకు ఇంటి స్థలాల కోసం గుడిసెలు ఏర్పాటు చేసుకుంటే రెవెన్యూ అధికారులు తొలగించడం తగదని సీపీఐ నాయకులు తెలిపారు.

### నిరుద్యోగ యువతను దగా చేసిన

# సర్కారును సాగనంపుదాం

## – ఉమ్మడి పార్టీల అభ్యర్థి సునీల్ కుమార్



మడకశిర మేజర్ న్యూస్ : ఉద్యోగం పేరిట నిరుద్యోగ యువతను దగా చేసిన పాలక వైకాపా జగన్ సర్కా రును సాగనంపుదాంటు ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్ట రు సునిల్ కుమార్ ఆరోపిస్తు బిజెపి, జనసేన, టిడిపి శ్రేణు లతో కూడి శు క్రవారం పట్ట ణంలో నిరశన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా అభ్యర్థి సునీల్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ అవ కాశాలు కల్పిస్తామని సర్కా రు నమ్మబలికి ఏపీపీఎస్సీ ప్రకటన విడుదల చేసి ఉద్యోగాల భర్తీలో భారిగా కుంభకోణం కు తెర లేపి నిరు ద్యోగ యువత జీవితాలతో చెలగాటం ఆడిందని విమర్శ లు గుప్పించారు. ఉద్యోగాల మాటున 150 కోట్ల కుంభకో ణం జగన్ ప్రభుత్వం పాల్ప డిందని ఆరోపిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో నినదించారు. దొంగ, అవినీతి ,లంచగొండి లకు పాల్పడిన సీఎం అంటూ నినాదాలు హోరెత్తిస్తూ జగన్ చిత్రపటాలను చించి నిరశన వ్యక్తంవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచి టిగ వక్కలిగ సాధికారిక కన్వీనర్ పాండురంగప్ప, టీడీపీమాజీ ఎంపీపీలు అశ్వత్తరామప్ప, అరుణ ఆదినారాయణ, మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు ,మాజీ మున్సి పల్ చైర్మన్ ప్రకాష్, జనసేన , బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిరివరం సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం

లేపాక్షి మేజర్ న్యూస్: మండలంలోని శిరివరం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందని లేపాక్షి మండల విద్యుత్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 కేవీ శిరివరం లైన్ నందు మరమ్మతుల కారణంగా 33/11 శిరివరం సబ్ స్టేషన్ పరిధిలోని శిరివరం, గోపిందేవరపల్లి, మనేపల్లి,గౌరిగానిపల్లి, ఎం.వెంకటా పురం, తిరుమలదేవరపల్లి కోడిపల్లి,విభూతి పల్లి,నాగేపల్లి, ఎస్ కొత్తపల్లి గ్రామాలకు శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుంది. ప్రజలందరూ విద్యుత్ శాఖకు సహకరిం చవలసినదిగా కోరడమైనది.

## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి యశోదదేవికి శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కందికుంట యశోద దేవిని టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ప్రకటిం చారు. శుక్రవారం కదిరి పట్టణంలో వారి స్వగృ హం వద్ద ఎమ్మె ల్యే అభ్యర్థి కందికుంట యశోదా దేవికి జన సేన నాయకులు కలిసి, పూల మొక్కను పూల మొక్కను అందజేసి శుభాకాం క్షలు తెలియ జేశారు. కందికుంట యశోదాదేవి గెలుపు కోసం జనసేన పార్టీ ఆధ్వ ర్యంలో విస్తృతం గా ప్రచారం చేసి, ఎమ్మెల్యేగా గెలిపిస్తా మన్నారు.

## ఆత్మీయ పలకరింపు యాత్ర

**పరిగి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఆత్మీయ పలకరింపు యాత్ర నిర్వహించారు. సమావేశంలో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పరిగి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలుగుదేశం, జనసేన, బిజెపి, పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ను ఏ విధంగా ఎదుర్కోవాలని గ్రామ స్థాయి నుండి ప్రతి ఒక్కరు కష్టపడి తెలుగుదేశం పార్టీకి అత్యధిక మెజార్టీ వచ్చేలా అందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని తెలియచేసారు. వైసిపి దౌర్జన్యాలు భరించలేక, టిడిపి ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందనన్న నమ్మకంతో మండలానికి చెందిన 6 వైసిపి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. వారిని సవితమ్మ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



# టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోదదేవి విస్తృత ప్రచారం

**– ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన – సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు కందికుంట యశోద దేవి అభ్యర్థన**



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోద దేవి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ప్రచార కార్యక్రమంలో దూసు కుపోతున్నారు. మున్సిపల్ పరిధిలోని కుటాగుళ్ల లోని 36వ వార్డు నందు కందికుంట యశోద దేవి ఇంటింటా ప్రచారం నిర్వహిం చారు. ప్రచార కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థిని కందికుంట యశోదా దేవికి మహిళలు హార తులు పట్టి తమ ఇళ్లకు స్వాగతించారు. ప్రచార కార్యక్రమంలో పోటీ చేస్తున్నానని వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని ఓటర్లను అభ్యర్థిం చారు. 20 సంవత్స రాలుగా కందికుంట వెంకటప్ర సాద్ మీ సేవలో ఉన్నారని, మీ సంక్షే మం కోసం కందికుంట కుటుంబం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించా లని కోరారు. తాను ఎమ్మెల్యేను అయితే కదిరి నియోజవర్గ ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి పెద్ద పీట వేస్తామని, నియోజక వర్గ ప్రజల మీ సమస్యలు పరిష్కారా నికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అని టిడిపి ప్రతి నేత చంద్రబాబు నాయుడు ప్రకటిం చిన సూపర్ సిక్స్ హామీలను ఓటర్లకు వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. కార్యక్రమంలో భాగంగా తెలుగు దేశం పార్టీ నాయకులతో పాటు జనసేన పార్టీ నాయకులు సైతం పాల్గొని కందికుంట యశోద దేవిని గెలిపించాలని వార్డు పరిధిలోని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కాటం మనోజ్, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, వార్డు పరిధిలోని నాయకులు టిడిపి నాయకులు, జనసేన నాయకు రాలు అనురాధ, ప్రేమలత, నాయకులు, పాల్గొన్నారు.

# దేవుని కృప, ఆశీర్వాదంతో బిఎస్ మక్బుల్ విజయం తథ్యం



**కదిరి, మేజర్ న్యూస్ :** దేవుని కృప ఆశీర్వాదం కలిగిన కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ తథ్యమని దైవ సేవకులు సదస్సులో నియోజకవర్గ పాస్టర్లు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని నారా యణరెడ్డి కాలనీలో ఉన్న నందు ఏర్పా టు చేసిన దైవ సేవకుల సదస్సుకు ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ హాజరయ్యా రు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరి హృద యాలను గెలుచు కోవాలని పాస్టర్లు కోరారు. చర్చి సభ్యులతోపాటు మా సంఘంలోని పేదల సాయ సహకారాలకు మీకు ఎల్లవేళలా అందించడానికి సిద్ధంగా ఉంటామని పాస్టర్లు బిఎస్ మక్బూల్ కి హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ దైవ సేవకుల సదస్సుకు హాజరు కావడం తనకు చాలా సంతోషంగా ఉందని, తన విద్యాభ్యాసం మొదలుపెట్టినది క్రిస్టియన్ పాఠశాలలోని పేర్కొన్నారు. నియోజకవర్గంలో దాదాపు 13 వేల ఓట్లు క్రిస్టియన్, మైనార్టీ సోదరి, సోదరులు నా వెంట నడుస్తారన్న నమ్మకం ఉందని తెలిపారు. క్రైస్తవ సోదరులకు ఏ అవసరం వచ్చిన తాను పలుకుతానని వారికి అండగా ఉంటా నని పేర్కొ న్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చర్చి పాస్టర్లకు ఐదు వేలు గౌరవ వేతనం ఇచ్చిన మనసున్న ముఖ్య మంత్రి అని కొని యాడారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, హిందూపురం ఎంపీగా శాంతమ్మను గెలిపిం చాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయ కులు పరికి సాధిక్, న్యాయవాది లోకేశ్వర్ రెడ్డి, పాస్టర్లు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ గోడౌన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శీతి రెడ్డిపల్లి సమీ పంలో సహకార సంఘం సహకారంతో దాదాపు రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ గోడౌన్ ను శుక్రవారం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రారంభిం చారు. తొలుత పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి మండ లంలోని వైఎస్ఆర్సిపి ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ఘనస్వా పలికారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతిని ధులతో కలిసి నూత నంగా నిర్మించిన వ్యవ సాయ గోడౌన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం ఏనాడు పట్టించుకోని పాపాన పోలేదన్నారు. రైతులుకు వ్యవసా యం దండగన్న చంద్రబాబుకు బుద్ధి వచ్చేలా జగనన్న వ్యవసాయాన్ని ఓ పండగలా చేసి చూపిం చారన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రతి గ్రామపంచాయతీలోనూ రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులు పండించిన అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ఒకే వ్యక్తి జగనన్నకే దక్కుతుం దన్నారు. అలాగే ప్రతి ఏటా మే నెలలో పంటల సాగు కోసం పెట్టుబడి సాయం కింద ఏడాదికి 13వ 500 రూపాయలు నేరుగా రైతులు ఖాతాల్లో జమ చేశార న్నారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల గుండెల్లో చిరస్థాయిగా జగనన్న నిలిచార న్నారు. రైతులు ఈ గోడౌన్లను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం పరిత పిస్తున్న ముఖ్యమంత్రి జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని అలాగే ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో రైతులందరూ అండగా ఉండి ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్య క్రమంలో జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, మండ ల కన్వీనర్ సూర్యనా రాయణ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవు టాల రమణారెడ్డి, ఆమడగూరు సింగల్ విండో అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనా రాయణ రెడ్డి, మహ మ్మదాబాద్ సింగల్ విండో అధ్యక్షులు బొట్టు స్వామి, సర్పం చులు సురేందర్ రెడ్డి, ఆదినారాయణ, శ్రీధర్ రెడ్డి, షబ్బీర్, మోహన్ రెడ్డి, ఎంపీటీసీలు శ్రీరాములు, పెద్దప య్య, మండల సచి వాల కన్వీనర్ జయ ప్ప,మండల రైతు సంఘం అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ రంగారెడ్డి, కో కన్వీనర్ లక్ష్మీనారా యణ, బట్రాజుల సంఘం స్టేట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, మండల డీలర్ల సంఘం అధ్యక్షులు కొండారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు నక్కల చిన్నప్ప, గోపాల్ రెడ్డి, మురళీమోహన్, ఆదినారాయణ, సురేష్, అమర్నాథ్ రెడ్డి, ఫక్కీర్ రెడ్డి, శ్రీకాంత్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి బోరు ఏర్పాటు..



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని జవుకల గ్రామం లో గత కొన్ని రోజులు గా తాగునీటి కోసం గ్రామ స్తులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారు. ఇందుకు స్పందించి న కొట్టువా రిపల్లి సర్పంచ్ ఆదినా రాయణ శుక్రవారం గ్రామ సమీపంలో తాగునీటి ఏర్పాటు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన బోరు లో తగినన్ని నీరు పడడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతులను లాభాల బాటలో నడిపించాలి : జాయింట్ కలెక్టర్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** వ్యవసాయ అనుబంధ రంగాలను పటిష్టం చేసి రైతులను లాభాల బాటలో నడిపించి ఆర్థికంగా బలోపేతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సలహా మండలి సమీక్ష సమావేశం జరిగింది. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణ రెడ్డి, సభ్యులు రవిచంద్ర రెడ్డి, కేశవ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై వి సుబ్బారావు, పట్టు పరిశ్రమల శాఖ అధికారి పద్మమ్మ ,ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, ఏపీ ఎమ్ఐపి పిడి సుదర్శన్, ఎల్డీఎం రమణకుమార్, ఏడీసీసీ బ్యాంక్ మేనేజర్ సురేఖ, మార్కెటింగ్ ఎడి నరసింహమూర్తి, విద్యుత్ శాఖ డీఈ శర్వానంద్, సీడ్స్ డిఎం సుబ్బయ్య ఏ డి ఏ లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న పాలవెల్లువ కార్యక్రమాన్ని విస్తృత పరచడంలో సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అర్హత కలిగిన పాడి పశు రైతులకు వీలైనంతగా బ్యాంకర్లు పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో 15 మినిట్స్ పథకం ద్వారా విరివిగా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. 2023- 24 సంవత్సరానికి సంబంధించి రబీ సీజన్ లో సాధారణ సాగు, ఈ క్రాప్ నమోదు తదితర అంశాల మీద జాయింట్ కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు. అనంతరం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆవుటాల రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి రైతులను అనేక రకాలుగా ప్రోత్సహిస్తున్నదని తెలిపారు. గ్రామాల వారీగా ఆర్బికేల పరిధిలో వ్యవసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో రైతులు పండించే పంటలపై శాఖా పరమైన సూచనలు ఇవ్వాలని కోరారు. రైతులకు పంట రుణాలను నిర్ణయించిన రుణం కంటే 10శాతం నుంచి 20శాతం అధికంగా మంజూరు చేయాలని కోరారు. ఆర్బికే లో ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశానుసారం జిల్లాలో వచ్చే ఖరీఫ్ లో విత్తన పంపిణీకి సంబంధించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నామని జిల్లా లో 1,00,444 క్వింటాళ్ల విత్త నం మంజూరు కావడం జరిగిందన్నారు. వేరుశనగ లో కొత్త రకాల విత్తనాల పంపిణీ చర్యలు చేపట్టామని తెలిపారు. ఏపి ఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్ మాట్లడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. 2023-24 ఏడా దికి సంబంధించి 7698 మంది రైతులు 9188.4 హెక్టార్లకు రిజిస్ట్రేషన్లు నమోదు చేసుకున్నారన్నారు. ఇందులో 6239 మంది రైతులు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

# నాగాభరణం వాహనంపై దర్శనమిచ్చిన చంద్రమౌళీశ్వరుడు

**ఉరవకొండ మేజర్ న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠంలో వెలసిన గవి మఠ స్థిత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చంద్రమౌళీశ్వరుడు శుక్రవారం నాగాభరణం వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు విరుపాక్షి వేకువ జామునే గవి మఠంలో వెలసిన గవి సిద్దేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, తదుపరి విశేష పూజలు జరిపారు. ఉత్సవాల్లో భాగంగా గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు సహాయ కమిషనర్ మరియు మేనేజర్ చిట్టెమ్మ పర్యవేక్షణలో రాత్రి చంద్రమౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తిని సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్ర స్వాముల ఆధ్వర్యంలో మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవమూర్తిని ప్రదర్శనగా తీసుకెళ్లి నాగాభరణం వాహనంపై కొలువు తీర్చారు. తదుపరి బాణసంచా పేల్చుతూ ఉత్సవ మూర్తిని ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించారు. అనంతరం స్వామిని తిరిగి గవి మఠం ప్రాంగణానికి చేర్చారు. ఈ కార్యక్రమంలో గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, సిబ్బంది నారాయణస్వామి, మధు, వెంకటేశులు, కరిబసీ, రఘు భక్తులు పాల్గొన్నారు.



## ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధి కారం చేపట్టాక రాష్ట్రం లో రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుండా వారి ముంగిటకే సంక్షే మ పథకాలు అందిం చడం ఎక్కడ లేదని, కేవలం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మామి ళ్ళకుంట్లపల్లి సచివా లయ పరిధిలో గల, 40 లక్షల వ్యయంతో రైతుల కోసం వ్యవ సాయ గోదామును ఎమ్మెల్యే ప్రారంభిం చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామంలోనే అన్ని రకాల సౌకర్యాలను ప్రభుత్వం అందించడం గొప్ప విషయమ న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న, ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డిని మరు వరాదని, మరొకమారు ఆయనకు అధికారం, ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజు నాయు డు, స్థానిక సర్పంచ్ రంగారెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవమ్మ మార్కెట్ యాడ్ చైర్మన్, శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి దామో దర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను, సింగల్ విండో అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు, బోయ పాటి జగన్మోహన్ చౌదరి, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, తిప్పే పల్లి సర్పంచ్ రామచం ద్రారెడ్డి, మైనార్టీ రాష్ట్ర నాయకులు షామీర్ భాష, స్థానిక నాయ కులు, బైపిరెడ్డి, కృష్ణా రెడ్డి, గ్రామ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పల్లె సింధూరకు ఘన స్వాగతం

పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూర కు టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికా రు. శుక్రవారం ఉదయం కొత్తచెరువు మండలంలోని కేసాపురం గ్రామ సమీపంలో పల్లె సింధూర కు నియోజవర్గంలోని ఆరు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. కేసాపురం గ్రామ సమీపంలోని వెంకటాపురం ఆంజనేయ స్వామి వద్ద పల్లె సింధూర భర్త కృష్ణ కిషోర్ రెడ్డి, మామ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి పూజలు నిర్వహించిన అనంతరం ఓపెన్ టాప్ వాహనం ద్వారా ప్రజలకు అభివాదం చేస్తూ నియోజవర్గంలోకి అడుగు పెట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గజమాలతో ఆమెకు స్వాగతం పలికారు. అక్కడి నుంచి కొడప గాని పల్లి, మైలేపల్లి గ్రామాల మీదుగా కొత్త చెరువుకు చేరుకోగా సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి స్వాగతం పలికారు. కొత్తచెరువు నుంచి బుక్కపట్నం, జానకంపల్లి, కర్ణాటక నాగేపల్లి మీదుగా పుట్టపర్తి పట్టణంలో ఆమె పర్యటించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన యాత్ర సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. పల్లె సింధూర కు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆమె నాయకత్వానికి స్వాగతం పలికారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం

## ప్రకృతి పరిరక్షణ అందరి బాధ్యత..

### - డీఐజీ అమ్మిరెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : కరువు జిల్లాలో చెట్లు, అడవులురక్షించడంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్ హెచ్ ఆర్ సి ఎన్ డి టి సంస్థ ఎంతో కృషి చేస్తుందని , ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని డీఐజీ అమ్మిరెడ్డి తెలియజేశారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ పోస్టర్లను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. డీఐజీ మాట్లాడుతూ ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని ఈసంస్థ సభ్యుల పరిరక్షణకు ఎటువంటి సహకారమైన అందిస్తామని ఆయన తెలియజేశారు. ఎటువంటి పారితోషకం, ప్రభుత్వనిధులు తీసుకోకుండా. ఎన్నోలక్షల చెట్లను, జిల్లావ్యాప్తంగా రక్షించడమే కాకుండా నాటించి పెంచిపోషిస్తూ. విద్యార్థులకు పెద్దఎత్తున పర్యావరణ విశిష్టతపై అవగాహన కలిగిస్తున్న సంస్థ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ హరిలాల్ నాయక్, సౌత్ ఇండియన్ కౌన్సిల్ మెంబర్ కిరణ్ నాయక్ , అనంతపురం జిల్లా అధ్యక్షుడు రంజిత్ నాయక్ ,మురళి నాయక్ , వికాస్ సింగ్ ,అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిదే అధికారం

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** వచ్చే ఎన్నికల్లో అధికారం టిడిపి, జనసేన, బీజేపి కూటమిదేనని సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమితో వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన బిజెపి పార్టీలతో ముందుకు వెళ్తున్నామని జగన్ రెడ్డి పాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు చరమగీతం పాడబోతున్నారు. ఏబీపీ- సీఓటర్, న్యూస్ 18 మెగా ఒపీనియన్ పోల్ సర్వే ఫలితాలు చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు పట్టం కట్టనున్నట్లు జాతీయ మీడియా సంస్థలు అంచనా వేశాయి. జగన్ రెడ్డి గద్దె దిగే రోజు దగ్గర్లోనే ఉందని, ప్రజలు కూటమికి మద్దతుగా నిలుస్తున్నారని స్పష్టం అవుతోంది. జగన్ మోహన్ రెడ్డి అక్రమ, అవినీతి పాలన ముగింపు దశకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా నిలుస్తున్నారని సర్వే గణాంకాలే పేర్కొంటున్నాయి. జగన్ అరాచక పాలనకు ముగింపుకు కౌంట్ డౌన్ ఇప్పటికే మొదలైందని సవితమ్మ గారు పేర్కొన్నారు. ఏపీపీఎస్సీ ని భ్రష్టు పట్టించిన జగన్ రెడ్డి, ఏపీపీఎస్సీని వైసీపీఎస్సీగా మార్చేసిన జగన్ రెడ్డి ఏపీపీఎస్సీలో 150 కోట్ల కుంభకోణం సంతలో పశువులను అమ్ముకున్నట్లు జగన్ రెడ్డి ఏపీపీఎస్సీ ఉద్యోగాలు అమ్ముకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్



రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే రాజీనామా చేయాలి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఏపీపీఎస్సీ ఉద్యోగాల కుంభకోణంలో 150 కోట్ల అవినీతి జరిగిందని గ్రూప్ 1, మెయిన్స్ లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగానని తప్పుడు మూల్యాంకనం ద్వారా తమ వారికి ఉద్యోగాలు కట్టబెట్టేందుకు ప్లాన్ చేసారని, టిఎస్‌పిఎస్సీ కుంభకోణం వల్ల మెరిట్ పొందిన నిరుద్యోగులకు జరిగిన నష్టం వల్ల తెలంగాణ సమాజం కేసిఆర్ కు ప్రజా కోర్టు శిక్ష వేసింది. అలాగే ఏపీ ప్రజానీకం కూడా ఏపీపీఎస్సీలో జరిగిన కుంభకోణానికి జగన్ రెడ్డికి ప్రజా కోర్టులో శిక్ష తప్పదని జగన్ కు ఏ మాత్రం నైతిక విలువలు, విశ్వసనీయత, ఉన్న తక్షణమే రాజీనామా చేయాలని పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వే ఫలితాలు చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు

**- శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి కార్యాలయంలో బి కె పార్థసారథి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి పాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు చరమగీతం పాడబోతున్నారు. ఏబీపీ- సీఓటర్, న్యూస్ 18 మెగా ఒపీనియన్ పోల్ సర్వే ఫలితాలు చూసి తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు పట్టం కట్టనున్నట్లు జాతీయ మీడియా సంస్థలు అంచనా వేశాయి.ప్రముఖ మీడియా సంస్థలు అయిన ఏబీపీ- సీఓటర్ తో కలిసి నిర్వహించిన సర్వేలో కూటమికి సుమారు 20 సీట్లు వస్తాయని పేర్కొంది. మరోవైపు న్యూస్ 18 నిర్వహించిన మెగా ఒపీనియన్ పోల్ కూడా తెలుగుదేశం- జనసేన- బీజేపీ కూటమే అధికారంలోకి వస్తుందని అంచనా వేసింది. జగన్ రెడ్డి గద్దె దిగే రోజు దగ్గర్లోనే ఉందని, ప్రజలు కూటమికి మద్దతుగా నిలుస్తున్నారని స్పష్టం అవుతోంది. ఎబిపి-సి వోటర్ సర్వే 2024 లోక్ సభ ఎన్నికలలో 45% ఓట్ షేర్‌తో టిడిపి, జెఎస్‌పి, బిజెపి కూటమికి ఘన విజయం సాధిస్తుందని అంచనా వేసింది. అంతేగాకుండా టీడీపీ-జేఎస్పీ-బీజేపీ కూటమికి 25 పార్లమెంట్ స్థానాలకు గానూ 20 స్థానాలను కూటమి దక్కించుకుంటుందని ఏబీపీ-సీ వోటర్ సర్వే తెలిపింది. న్యూస్ 18 ఒపీనియన్ పోల్ ప్రకారం టీడీపీ-జేఎస్పీ-బీజేపీ 18 పార్లమెంటరీ స్థానాలను దక్కించుకుంటుంది. జగన్ మోహన్ రెడ్డి అక్రమ, అవినీతి పాలన ముగింపు దశకు చేరుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ మోహన్ రెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా నిలుస్తున్నారని సర్వే గణాంకాలే పేర్కొంటున్నాయి. జగన్ అరాచక పాలనకు ముగింపుకు కౌంట్ డౌన్ ఇప్పటికే మొదలైందని తెలిపారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, పెనుకొండ పట్టణ బిసి సెల్ అధ్యక్షుడు శంకర్, గోనిపేట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సేవ చేయుటలోనే నిజమైన సంతృప్తి

**- శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రోగులకు సేవ చేయుటలోనే నిజమైన సంతృప్తి ఉందని శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 260 మంది రోగులకు సహాయకులకు భోజనపు ప్యాకెట్లను, వాటర్ ప్యాకెట్లను వైద్యులు, సిస్టర్ల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకంగా స్వీట్ అని కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమానికి సేవాదాతగా కీర్తిశేషులు ఆవుల తాయమ్మ వారి కుమారుడు కీర్తిశేషులు ఆవుల కిష్టప్ప వారి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల వారు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ దాతల సహాయ సహకారాములతోనే ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్నామని, దాతల సహాయ సహకారాలు మరువలేనివని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా సమితి వారు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు ఇటువంటి అన్నదాన కార్యక్రమం చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని, ఇది రోగులకు వరం లాగా మారిందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి తరపున డాక్టర్ నజీర్, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది శ్రీ సత్యసాయి సేవా సమితి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 27 మంది శ్రీ సత్యసాయి సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

# పట్టణంలో అభివృద్ధి పనులకు మహర్దశ

**-లక్ష్మీ నరసింహ కాలనీలో రూ.5లక్షల నిధులతో సిసి రోడ్డు, మురుగు కాలువ నిర్మాణ పనులు**

**-భూమి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించిన సర్పంచ్ మీనుగ లలిత**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో అభివృద్ధి పనులకు మహర్దశ పట్టుకుందని, ప్రజల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనలో భాగంగా సిమెంట్ రహదారులు, మురుగు కాలువల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, ఎంపీపీ వెలిగొండ నరసింహులు, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, జడ్పిటిసి పార్వతమ్మ అన్నారు. పంచాయతీ పరిధిలోని లక్ష్మీ నరసింహ కాలనీలో రూ.5లక్షల పంచాయతీ నిధులతో మంజూరైన సిమెంట్ రోడ్డు, మురుగు కాలువల ఏర్పాటుకు సర్పంచ్ లలితమ్మ వైకాపా శ్రేణులతో కలిసి భూమి పూజలు నిర్వహించి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులకు పెద్దపీట వేసినట్లు గుర్తు చేశారు. గ్రామాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో సిమెంట్ రహదారులు, మురుగునీటి కాలువల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పట్టణంలో అవసరం ఉన్న ప్రతి చోట సిమెంట్ రోడ్లు, మురుగు కాలువలు, కల్వర్టులు, సిస్టం ట్యాంక్ ఏర్పాటుకు కృషి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజ్, జోగి వెంకటేశులు, ఆసిఫ్, జోగి భీమా, ఆమిద్యాల రాజేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## సామూహిక లలితా

# సహస్రనామ స్తోత్ర పారాయణం



**హిందూపురం మేజర్ న్యూస్:-** హిందూపురం పట్టణ పరిధిలోని డిఆర్ కాలనీ నందు వెలసినటువంటి మారెమ్మ దేవస్థానంలో నిర్వహించి నటువంటి మృత్తికా కంకణ పూజా కార్యక్రమానికి శ్రీపీఠం పీఠాధిపతులు శ్రీ పరిపూర్ణానంద స్వామీజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా వందలాదిమంది మహిళా మణులు సామూహిక లలిత సహస్రనామ స్తోత్ర పారాయణం గావించారు.ఈ కార్యక్రమంలో పూజ్య స్వామీజీ దివ్య ప్రవచనం చేస్తూ సకల చరాచర జగత్తుకు మూలం అమ్మవారు అని ఆ అమ్మవారి స్వరుపిణులు మన మహిళా మణులు అని ప్రవచించారు. ఈ కార్యక్రమం బంజారా సంఘం వారి ఆధ్వర్యంలో వెలిసినటువంటి మారెమ్మ దేవస్థానంలో జరిగినది. ఈ కార్యక్రమానికి వందలాదిమంది హైందవ భక్తులు స్వామి ప్రవచనాన్ని ఆస్వాదించుటకు విచ్చేసి భక్తి పారావశ్యం లో అన్నాదించారు.

# తెదేపా గెలుపు చరిత్ర తిరగ రాయాల్సింది ప్రజలే

**-చేనేతల జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తాం**

**-ఉరవకొండ శాసనసభ్యులు పయ్యావుల కేశవ్**





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గత రెండు దశాబ్దాల క్రితం ( 1994 ) చోటు చేసుకున్న తెదేపా గెలుపు చరిత్ర రానున్న ఎన్నికల్లో తిరగరాయాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలదేనని, ఉరవకొండ శాసనసభ్యునిగా పయ్యావుల కేశవ్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం, అదేవిధంగా ఈ దఫా తెదేపా, జనసేన, భాజాపా కూటమి సైతం రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని, ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేశవ్ ఉద్ఘాటించారు. శుక్రవారం తొగట వీర కళ్యాణమండపంలో శ్రీ తొగట వీర క్షత్రియ చేనేత సోదరుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ఎమ్మెల్యే కేశవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుత వైకాపా పాలనలో చేనేత రంగం కుదేలయిందని, ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరగడం ఒకవైపు, చేనేతల ఉత్పత్తులకు సరియైన గిట్టుబాటు ధర లేక మరోవైపు కార్మికుల బతుకులు చితిమేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ప్రభుత్వ ప్రోత్సాహం కరువవడంతో చేనేతలు ఉపాధిని వెతుకుతూ ఇతర ప్రాంతాలకు వలస బాట పట్టడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో తెదేపా భాజపా జనసేన కూటమి అధికారంలోకి రాగానే చేనేతల జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకొస్తామని, కార్మికులకు అందుబాటులో ఉండే మగ్గాలను తీసుకొచ్చి చేనేతల జీవితాలు మెరుగుపరుస్తామని కేశవ్ భరోసా కల్పించారు. 25 ఏళ్ల కాలంగా రాజకీయంగా ఎంతగానో ఆదరించి అండగా నిలచిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని, రాష్ట్రంలో ప్రజా గళాన్ని ప్రతిధ్వనించే నిప్పు కనికగా నాలో చైతన్యం నింపిన ఘనత ప్రజలదేనని తెలిపారు. అధికార వైకాపా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ గాలికి వదిలేసిందని, పట్టణముతో పాటు చాలా గ్రామాల్లో తీవ్రమైన ఎన్నడూ లేనంతగా తాగునీటి ఎద్దడి నెలకొందని, శాసనసభ్యుని బాధ్యతగా అధికారులు, జిల్లా కలెక్టర్ పై ఒత్తిడి తెస్తే కానీ తుంగభద్ర జలాలు సమ్మర్ స్టోరేజీలోకి పంపింగ్ చేయాలన్న బాధ్యత వారికి గుర్తుకు రాలేదని కేశవ్ విమర్శించారు. తెదేపా అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు, రోడ్డు నిర్మాణాలు, ఇతరత్రాభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. చేనేతల సమస్యలను అర్థం చేసుకొని వాటిని పరిష్కరించే పటిష్ట నాయకత్వం నియోజకవర్గానికి అవసరమన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఎమ్మెల్యే కేశవ్ సూచించారు. చేనేతల జీవితాలను బాగు చేసే బాధ్యత తీసుకుంటానని, ముఖ్యంగా పట్టణములో పంచమ జ్యోతుల ఉత్సవ నిర్వహణకు అవసరమైన భవన సదుపాయం ఏర్పాటుకు తన వంతు హామీ ఇస్తున్నట్లు పయ్యావుల తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ బటన్ నొక్కి తాయిలాలు అందిస్తే తమ జీవితాలు బాగుపడవు అన్న విషయాన్ని గుర్తించుకోవాలని, తమ శాశ్వత జీవనోపాధికి పాటుపడే తెదేపా భాజాపా జనసేన కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు వేల్పుల శ్రీనివాసులు, మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, మాజీ సర్పంచ్ వేల్పుల లీలావతి, చందా రామచంద్ర, మాజీ ఉపసర్పంచ్ నున్నా రంగనాయకులు, పెద్దకోట్ల శ్రీనివాసులు, శంకర సుదర్శన్, పల్లా నరసింహులు, నీలూరి తిప్పయ్య, ప్రభాకర్, పల్లా హరినాథ్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# డాక్టర్ నిర్లక్ష్యంతోనే విద్యార్థిని మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ ఆస్పత్రులు నడుపుతూ ఓ నిండు ప్రణాన్ని బలితీసుకున్న డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి డిమాండ్ చేశారు.శనివారం కమాలనగర్ లోని శ్రీనివాస న్యూరో స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన ఇంటర్ విద్యార్థిని అంకిత మృతి దేహాన్ని పరిశీలించి మృతురాలి కుటుంబ సభ్యులతో కలిసి డిఎం%ఌ% హెచ్ఓ వెంటనే రావాలని డాక్టర్,ఆస్పత్రి లైసెన్సులు రద్దు చేయాలని నినాదాలు చేస్తూ సాకే హరి ఆస్పత్రి ముందు ధర్నా చేపట్టారు.అంకిత మృతికి పూర్తి బాధ్యత డాక్టర్ వెంకట రమణ,డ్యూటీ సిబ్బందే కారణమని వీరిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నినదించారు. సాకే హరి మాట్లాడుతూ.. ప్రైవేట్ అస్పత్రులన్ని డబ్బు సంపాదించడమే లక్ష్యంగా చేసుకొని పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని వాపోయారు. విద్యార్థిని అంకిత ఫిట్స్ వ్యాధితో ఆసుపత్రిలో చేరితే ఆరు నెలలుగా చికిత్స పేరుతో లక్షలాది రూపాయలు గుంజుకున్నారే తప్ప ఆరోగ్యం నయం కాలేదన్నారు.రకరకాల వ్యాధులు ఉన్నాయని చెబుతూ 6నెలలుగా చికిత్స చేశారని అందులో రక్తహీనత ఎక్కువగా ఉందని 8 లక్షలు కాజేసారన్నారు. అర్ధరాత్రి రక్తం ఎక్కించారని అప్పటినుండి అంకిత నోట్లో నురుగు కట్టుకొని గట్టిగా అరుస్తూ ఇబ్బంది పడుతుంటే ఇదే విషయాన్ని డాక్టర్ తెలియజేసిన డాక్టర్ సకాలంలో రాకపోగా ఏమీ కాదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతోనే మా కూతురు ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని తల్లిదండ్రులే స్వయాన తెలియజేస్తున్నారంటే ప్రైవేట్ ఆస్పత్రిలో ఎంత దారుణంగా వైద్య సేవలు అందిస్తు న్నారో అర్ధమౌతుందన్నారు. డిఎంహెచ్ఓ ఆస్పత్రిని సందర్శించి విద్యార్థిని మృతిపై పలు విషయాలుపై డాక్టర్ ను విచారించి టీమ్ ఆఫ్ డాక్టర్స్ తో ఎంక్వయిరీ చేయించి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ధర్నా ఆసుపత్రి ముందు చేస్తున్నటువంటి ఆందోళన కార్యక్రమం ఉధృతం అవుతుందని భావించిన సిఐలు రెడ్డప్ప.ప్రతాప్ రెడ్డి.క్రాంతి కుమార్ పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.







## ఎస్‌యుసిఐ అనంతపురం అభ్యర్థుల ప్రకటన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రానున్న లోక్ సభకు మరియు శాసనసభకు జరిగే ఎన్నికల్లో సోషలిస్టు యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు ) పార్టీ తరఫున అనంతపురం అర్బన్ శాసనసభ నియోజకవర్గానికి ఎస్.యు.సి.ఐ.(సి) పార్టీ జిల్లా కార్యదర్శి డి. రాఘవేంద్ర , అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బి. నాగముత్యాలు పోటీ చేస్తారని, వీటితో పాటు విజయవాడ(సెంట్రల్), కర్నూలు, హిందూపురం, తిరుపతి, అనంతపురం అర్బన్ తో కలిపి మొత్తం 5 శాసనసభ స్థానాల్లో పార్టీ పోటీ చేస్తుందని, కర్నూలు, విజయవాడ, హిందూపురం, అనంతపురం కలపి మొత్తం 4 లోక్ సభ స్థానాల్లో పోటీ చేస్తుందని ఎస్.యు.సి.ఐ(సి) పార్టీ జిల్లా కార్యాలయంలో ఈ రోజు జరిగిన విలేకర్ల సమావేశంలో ఎస్.యు.సి.ఐ(సి) పార్టీ రాష్ట్ర కార్యదర్శి , కేంద్ర కమిటీ సభ్యులు బి.ఎస్. అమర్ నాథ్ ప్రకటించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు జాబితాను ప్రకటించారు. దేశ వ్యాప్తంగా ఎస్.యు.సి.ఐ (సి) పార్టీ అభ్యర్థులు 19 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలలో 151 లోక్ సభ స్థానాలకు , ఒరిస్సాలో 28 శాసనసభ స్థానాలకు పార్టీ పోటీ చేస్తోందని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేఅభ్యర్థి డి. రాఘవేంద్ర, ఎంపీ అభ్యర్థి డి. నాగముత్యాలు, జిల్లా కమిటీ సభ్యులు కె.తబ్రేజ్ ఖాన్, ఈ.మహేష్ పాల్గొన్నారు.

## విజయమే లక్ష్యంగా క్రీడాకారులు సత్తా చాటండి

**– రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సీఈవో సి వెంకటేశులు పిలుపు**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మార్చి 28నుండి ఏప్రిల్ 01 తేది వరకు మహారాష్ట్ర రాష్ట్రం ఔరంగాబాద్ లో జరిగే జాతీయస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే బాలుర, బాలికల ఆంధ్ర ప్రదేశ్ జట్ల ఎంపికలు ఈ రోజు 15వ తేదీన ఆర్డిటి అనంత క్రీడా మైదానం అనంతపురం నందు జరిగాయి ఆంధ్ర ప్రదేశ్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ సీఈవో శ్రీ వెంకటేశులు తెలిపారు. ఈ ఎంపిక లకు ఆంధ్రప్రదేశ్లోని 13 జిల్లాల నుండి 200 మంది బాల,బాలికల క్రీడాకారులు హాజరయ్యారని ఆంధ్ర ప్రదేశ్ సాఫ్ట్బాల్ అసోసియేషన్ సీ.ఈ.వో శ్రీ వెంకటేశులు తెలిపారు. హాజరైన బాల, బాలికల క్రీడాకారులలో అత్యంత నైపుణ్యం కనబరిచిన క్రీడాకారులను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరపున పాల్గొంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంపికైన క్రీడాకారులకు ఈనెల 20 తేదీ నుండి27వరకు కోచింగ్ క్యాంప్ నిర్వహించబడునని క్రీడాకారులందరూ కోచింగ్ క్యాంప్ లో నిబద్ధతతో శిక్షణ ఉంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జాతీయస్థాయిలో విజయం సాధించాలని ఈ సందర్భంగా వెంకటేశులు సీ.ఈ.ఓ సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాగేంద్ర కార్యదర్శి సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, గోపాల్ రెడ్డి పిడి, రమేష్ చిత్తూరు జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ, సాంబశివరావు కృష్ణాజిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, నరసింహారెడ్డి గుంటూరు జిల్లా సాఫ్ట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ, విజయ్, లతాదేవి పిడి,చంద్ర పిడి,సంజీవరయుడు పి డి,సురేష్ పి ఈ టి, కోచ్ లు బద్రి, మహేష్ , సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే టికెట్ జనసేనకు ఇవ్వకపోతే పార్టీని బతికించుకోలేం

- ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఒక్క సీటు కూడా ఇవ్వకపోతే ప్రజల్లోకి వెళ్లలేం ?
- తొలుత సీటు జనసేనకు కన్మర్ఫ్ చేసి ఇప్పుడు లేదనే సంకేతాన్ని జీర్ణించుకోలేకోపోతున్నాం
- ఎట్టిపరిస్థితుల్లోనూ అనంతపురము అర్బన్ జనసేనకే కేటాయించాలి
- కన్నీటిపర్యంతంతో పార్టీ అధినేతను వేడుకున్న అనంత జనసేన నాయకులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులో భాగంగా అనంతపురము అర్బన్ జనసేనకు కేటాయించకపోతే ఉమ్మడి అనంతపురము జిల్లాలోనే పార్టీని బతికించుకోలేమని, నాలుగున్నర ఏళ్లు అహర్నిశలు ప్రజల్లోకి వెళ్లి పోరాటాలు చేసీ ఎన్నికలప్పుడు టికెట్ లేదనే సంకాతాన్ని జీర్ణించుకోలేకపోతున్నా మని అనంతపురము అర్బన్ జనసేన నాయకులు కన్నీంటి పర్యంతమయ్యారు. శుక్రవారం నగరంలోని బాలాజీ రెసీడెన్సీ కార్యాలయంలో జనసేన నగర అధ్యక్షులు బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శు కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు సంజీవ రాయుడు, జయమ్మ, నగర ప్రధాన కార్యదర్శి దరాజ్ భాష విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనసేన అవిర్భావ సభలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నిన్నటి రోజున పొత్తులో భాగంగా జనసేన పలు అసెంబ్లీ సీట్లకు కోల్పోయి నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పరన్నారు. ఆయన చెప్పిన మాటలను బట్టి అనంతపురము అర్బన్ సీటు జనసేన నుంచి చేజరే ప్రమాదముందని పార్టీ నాయకులు, కార్యకర్తలు మనోవేదనకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా అనంతపురము అర్బన్ టికెట్ జనసేనకే చెప్పడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో పనిచేస్తున్నారని, ఇప్పుడు సీటు చేజరిపోతుందనే ప్రచార జరుగోతందని, దీంతో కార్యకర్తలు నిరాశ, ఆవేదనతో కన్నీంటి పర్యంతమవుతున్నారని, వారిని ఓదర్చలేకపోతున్నామని వాపోయారు. ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఒక్క సీటు కూడా జనసేనకు ఇవ్వకపోతే భవిష్యత్తులో ఇక్కడ పార్టీ మనుగడ కష్టమని, పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనసేన అవిర్భావం నుంచి పార్టీ అధినేత పిలుపునిచ్చే ఇచ్చే ప్రతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు, అర్బన్ కమిటి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కటి విజయవంతంగా నిర్వహిస్తూ మరో వైపు ప్రజల్లోకి వెళ్లుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లామన్నారు.వచ్చే ఎన్నికల్లో జనసేన అభ్యర్థికే మా ఓటు వేస్తామని ప్రజలు జనసేన నాయకులు, కార్యకర్తలతో చెప్పారని, ఇప్పుడు ఎమ్మెల్యే సీటు జనసేన ఇవ్వకపోతే ప్రజలకు ఏమని సమధానం చెప్పుకోవాలని వాపోయారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే జనసేన అభ్యర్థికే కేటాయిస్తే అత్యధిక మెజారిటితో గెలిపించి బహుమతిగా ఇస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ను చేతులు జోడించి కన్నీంటి పర్యంతంతో వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రాపా ధనుంజయ్, ఆవుకు విజయకుమార్ ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు సదానందం, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శులు లాల్ స్వామి, కుమ్మర మురళి, వీరమహిళలు పాల్గొన్నారు.

## అభ్యర్థి సునీల్‌ను మాజీ ఎమ్మెల్యే ఈరన్నల గృహ నిర్బంధం



మడకశిర మేజర్ న్యూస్ : నియోజక వర్గ కేంద్రం మడకశిరలో ఉమ్మడి పార్టీ శ్రేణులతో కూడి నిరశన ప్రదర్శన చేపట్టేందుకు వెళ్తున్నారన్న సమాచారంతో అమరాపురం స్టేషన్ పోలీసులు శుక్రవారం అభ్యర్థి సునీల్, తండ్రి మాజీ ఎమ్మె ల్యే ఈరన్న లను ముంద స్తుగా గృహ నిర్భం చేసారు. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో పార్టీ అధిష్టానం ఆదేశం మేర గ్రూప్ వన్ క సంబందించి ఏపీపీ ఎస్సీలో అవకతకలు జరిగిన నేపత్యంలో ఉమ్మడి పార్టీ శ్రేణులతో కూడి నిరశన ప్రదర్శన చేపట్టేందుకు బయలు దేరేందుకు సిద్ధం అయ్యారు. ఈ విషయం కాస్త అమరాపురం పోలీసులకు చేరడం ముందస్తుగా మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యేఈరన్న, తనయుడు అభ్యర్థి సునీల్ లు నివాసం వద్దకు చేరుకొని గృహ నిర్బంధం చేసారు. ఇదిలా వుండగా గృహ నిర్చంధంలో వున్న అభ్యర్థి డాక్టరు సునిల్ కుమార్ అక్కడ విధుల్లో వున్న మడకశిరకు చేరుకోని నిరశన ప్రదర్శనలో పాల్గొనడం విశేషం.

## టిడిపి కూటమిని గెలిపిస్తే ప్రజలకు మెరుగైన పాలన..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :వచ్చే ఎన్నికల్లో టిడిపి ,జనసేన, బిజెపి కూటమి ప్రజలు గెలిపిస్తే మెరుగైన పాలన అందుతుందని టిడిపి ఆత్మకూరు మండల ఇన్చార్జి బాలాజీ, మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని వడ్డేపల్లి గ్రామాలలో టిడిపి నాయకులు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలు, మినీ మేనిఫెస్టో హామీలను గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థి పరిటాల సున్నితనం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు ప్రధాన కార్యదర్శి గడిపూడి నారాయణస్వామి, గోరి దిండ్ల అనిల చౌదరి, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి పరశురాం, మాజీ జడ్పిటిసి కుల్లాయప్ప, హిందూపూర్ పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి , మాజీ కన్వీనర్లు కృష్ణమోహన్ చౌదరి, వెంకట్ నారాయణ, సూర్యనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణ గోపాల్ చౌదరి ,శ్రీకృష్ణ చౌదరి ,సర్దార్ అప్ప ,వెంకట్ రాముడు తదితరులు పాల్గొన్నారు.



# పోరాటంతోనే మహిళలకు సమాన హక్కులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నేటి సమాజంలోమహిళల అనుభవిస్తున్న హక్కులు పోరాటంతో సాధించుకున్నవేనని జన విజ్ఞాన వేదిక నగర గౌరవ అధ్యక్షురాలు డా.పి.ప్రసూన తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక నగర కమిటీ , సమత ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ట్స్ కళాశాల మహిళా హాస్టల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డా ప్రసూన మాట్లాడుతూ ఒకప్పుడు మహిళలకు ఎటువంటి హక్కులు ఉండేవి కావాని, పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు కావాలని చేసిన పోరాటంలో దాదాపుగా 146 మంది మహిళలు తమ ప్రాణాలను కోల్పోయారని అది మార్చి 8న జరగడంతో 1975లో ఐక్యరాజ్యసమితి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.ఎంతో పోరాటం చేసి మహిళలు సమాన హక్కులు సాధించుకున్నప్పటికీ ప్రభుత్వాలు వాటిని అమలు చేసే విషయంలో విఫలమవుతున్నాయని,దీనికి తోడు సనాతన ధర్మం పేరుతో మహిళలను వంటింటికే పరిమితం చేయాలని భారతీయ సమాజం చూస్తుందని అన్నారు.నేటి విద్యార్థినులె రేపటి నాయకురాళ్లని ఐక్యమత్యంతో చేసే పోరాటాలతోనే తమ హక్కులు నిలుపుకోగలమని విద్యార్థులను ఉద్దేశించి ఆమె అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు హేమామాలిని,సత్య సాయి కళాశాల తెలుగు అధ్యాపకురాలు యమునా రాణి, సమత జిల్లా కన్వీనర్ విజయలక్ష్మి ,సమతా నాయకులు రాధా,లక్ష్మి ,శశికళ,రాజ్యలక్ష్మి, జన విజ్ఞాన వేదిక నగర కమిటీ అధ్యక్షులు రామిరెడ్డి,నాయకులు లక్ష్మీనారాయణ రామకృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.



# ఫీజుతో సంబంధం లేకుండా పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వాలి



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** ఈనెల 18 నుంచి ప్రారంభం కానున్న పదవతరగతి పరీక్షలకు జిల్లాలోని కార్పొరేట్, ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యాలు ఫీజు కట్టలేదని విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా ఫీజు పూర్తి చెల్లిస్తేనే హాల్ టికెట్ ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్నారని, అలాంటి స్కూల్ లపై చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసింహ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రధానంగా నారాయణ, చైతన్య , ఎస్ ఆర్, భాష్యం , ట్రెల్లిస్, పలు కార్పొరేట్ స్కూళ్ళ యాజమాన్యాలు ఫీజులు పూర్తి చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థుల తల్లితండ్రులకు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారన్నారు.పరీక్షలు దగ్గరికి వస్తున్న సమయంలో విద్యార్థులు చదువు మీద శ్రద్ధ పెట్టకుండా హాల్ టికెట్ రాలేదన్న బాధతో విద్యార్థులు భయపడుతున్నారన్నారు.తక్షణమే జిల్లా డిఈ వో స్పందించి ప్రతి స్కూల్ కు సర్క్యులర్ జారీ చేసి ప్రతి విద్యార్థికి హాల్ టికెట్ ఇవ్వాలని కోరారు. ప్రతి పరీక్ష సెంటర్ వద్ద విద్యార్థులకి అని వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో శ్రీ జ్ఞానసాయి విద్యానికేతన్

# స్కూల్ విద్యార్థులు విజయదుందుభి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ జ్ఞాన సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడి యం స్కూల్ విద్యా ర్థులు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితా లలో విజయ దంక మోగించారు. ఐదవ తరగతి చదువుతన్న విద్యార్థులకు అకాడ మిక్ సిలబస్ తో పా టు, సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షకు సం బంధించిన సిలబస్ ను కూడా ప్రత్యేక క్లాసులు నిర్వహించి శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు. శిక్షణ తీసుకు న్న 12 మంది విద్యా ర్థులలో పదిమంది విద్యార్థులు అర్హత సాధించారని కరస్పాం డెంట్ క్రిష్ణమోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఒడిసి ప్రధాన రహదారుల వెంట విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు . అర్హత సాధించిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ క్రిష్ణమోహన్ రెడ్డి, ఉపా ధ్యాయ బృందం, తల్లి దండ్రులు, పుర ప్రము కులు అభినందిం చారు.



# రఘు సైనిక్ స్కూల్ విద్యార్థులను అభినందించిన డిఐజి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సైనిక స్కూల్ ప్రవేశ పరీక్ష లో అత్యంత ప్రతిభ కనబరిచిన రఘు సైనిక స్కూల్ విద్యార్థులను అనంతపురం రేంజ్ డీఐజీ అమ్మి రెడ్డి శుక్రవారం తన చాంబర్లో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల డైరెక్టర్లు రాఘవేంద్రను డి ఐ జి అభినందించారు.



# ప్రతి ఇంటికి సంక్షేమ లబ్ధిని వివరించండి

## - వాలంటీర్ల సంక్షేమానికి కృషి చేస్తా
## - సమన్వయకర్త ఈరలక్కప్ప



మడకశిర మేజర్ న్యూస్ : వైకాపా ప్రభుత్వంలో లబ్ధి పొందిన ప్రతి కుటుంబానికి వెళ్లి వాలంటీర్లు గృహసారతులు భూతి ఇన్చార్జులు అవగాహన కల్పించి వైకాపా ప్రభుత్వానికి మరో అవకాశాన్ని కల్పించాలని కోరాలని సమన్వయకర్త ఈరల కప్ప సూచించారు. శుక్రవారం మడకశిర పట్టణంలోని మారుతీ నగర్ లో ఈర లక్కప్ప స్వగృహం వద్ద సచివాలయ కన్వీనర్లు బూత్ కమిటీ సభ్యులు వాలంటీర్ల, గృహ సారథులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని కాంచించే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తిరిగి మనం ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. వాలంటీర్ల వ్యవస్థ పై ఎలాంటి ఆందోళన చెందవద్దని వారి సంక్షేమానికి కూడా తాను కృషి చేస్తానని తను ఎమ్మెల్యే అయితే తనకు వచ్చే వేతనంలో సగభాగం వాలంటీర్ల సేవలకే ఉపయోగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఏ ముఖ్యమంత్రి కూడా తమ ప్రభుత్వంలో లబ్ధి పొంది ఉంటేనే తమకు ఓటు వేయండి అని చెప్పిన దాఖలాలు భారత దేశ చరిత్రలోనే లేవని కావున ధైర్యంగా ప్రతి కార్యకర్త వెళ్లి ఇంటింటికి వెళ్లి లబ్ధి పొందిన కుటుంబాలతో మాట్లాడి వైకాపా ప్రభుత్వానికి అండగా ఉండాలని సూచించాలన్నారు. పరిశీల కుడు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బూత్ స్థాయి నుండి సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు సూచిస్తూనే మేము సిద్ధం మీరు సిద్ధమేనా అంటూ వారిని ఉత్తేజపరిచారు. రెండోసారి కూడా ముఖ్యమంత్రి అవుతాడు కావున ప్రతి ఒక్కరూ కష్టించి పనిచేసే తప్ప ఈ ప్రభుత్వం మిమ్మల్ని గుర్తించదు కష్టపడే వారిని గుర్తిస్తుందని ఈ సందర్భంగా ఆయన అనేకమంది కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి హెచ్ బి ఐ నరసిగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి వైసీ గోవర్ధన్ రెడ్డి, వై ఎన్ రవి శేఖర్ రెడ్డి, శివ కుమార్, కాంతరాజు, రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ నళిని రంగే గౌడ్,జడ్పిటిసి లోభూతరాజు,నరసింహమూర్తి , రొళ్ళ ఎంపీపీ కవిత రంగే గౌడ్,తదితరులు ప్రసంగిస్తూ బూతు స్థాయి నుండి ఎన్నికలకు సిద్ధం కావాలని అందుకోసం ప్రతి కార్యకర్త నిత్యం జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను మమేకం చేసుకుంటూ జరగబోయే ఎన్నికల్లో మడకశిర కోటపై మరో మారు వైకాపా జెండా రెపరెపలాడాలని వారు పిలుపునిచ్చారుమడకశిర కోటపై మరో మారు వైకాపా జెండా రెపరెపలాడాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ ,పుట్టకామప్ప డైరెక్టర్లు శాలిని,నాగరాజు,,జెసిఎస్ కన్వీనర్లు విక్రమ్, పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తా : పల్లె సింధూర

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల పరిధిలోగల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని పుట్టపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పల్లె సింధూర పేర్కొన్నారు. శుక్రవారం కొత్తచెరువు మండలంలోని కేసాపురం గ్రామ సమీపం నుంచి నియోజకవర్గంలోని అన్ని మండలాలు వచ్చిన నాయకులు కార్యకర్తలతో కలసి పుట్టపర్తి వరకు ఊరేగింపుగా వచ్చిన అనంతరం పల్లె సింధూర మాట్లాడుతూ నియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించడానికి అవసరమైన చర్యలు చేపడతానని పేర్కొన్నారు. నియోజవర్గంలోని అన్ని చెరువులకు నీటిని నింపే విధంగా ప్రయత్నిస్తానని, నియోజవర్గంలో తాగునీరు, సాగునీరు ప్రతి గ్రామానికి అందించడానికి తన సాయ శక్తుల కృషి చేస్తానన్నారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, ఈ ప్రాంత ప్రజలు తమ కుటుంబానికి చూపిస్తున్న రుణం తీర్చుకోలేనిదన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇస్తామన్నారు.



# లేపాక్షిలో ఘనంగా వైయస్సార్ చేయూత కార్యక్రమం

లేపాక్షి మేజర్ న్యూస్:-మండల కేంద్రంలోని ఆర్ జె హెచ్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం నాడు వైయస్సార్ చేయూత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైసీపీ ఇన్చార్జ్ దీపిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ చేయూత పథకం ద్వారా 45-60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు సంవత్సరానికి రూ. 18,500 చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను 75 వేల రూపాయల నగదును నేరుగా మహిళల ఖాతాలలోకి జమ చేశారు.ఇవే కాకుండా మహిళల కోసం వైయస్సార్ ఆసరా అదేవిధంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకుని వచ్చారు.ఇక్కడ హిందూపురంలో దాదాపు 40 సంవత్సరాల నుంచి టీడీపీ ఎమ్మెల్యే గెలుస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. హిందూపురంలో అభివృద్ధి చూస్తే శూన్యం. ఆయన ఎల్లప్పుడూ సినిమా షూటింగ్లకు హైదరాబాద్ కి పరిమితమైనారు . అయితే దాదాపు పది నెలల క్రితం నేను హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్తగా వచ్చిన తర్వాత ప్రతి ఇంటికి తిరిగి పసుపు కుంకుమ కింద చీరలు పంపిణీ చేస్తుపరిచయం చేసుకుంటూ వారి సమస్యలను తెలుసుకొని తిరుగుతున్నాను. అయితే సర్వేలలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఓడిపోతారు అని తేలడంతో నేడు 10 సంవత్సరాల నుంచి ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే ప్రతి ఇంటికి చీరలు పంపిణీ చేస్తున్నారు. వీటిని అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారఅన్నారు.ఈసారి జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక మహిళకు హిందూపురంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు,ఎంపీ అభ్యర్థిగా బోయ శాంతమ్మ అవకాశం ఇవ్వడం జరిగింది. కావున మీరందరూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్పీటీసీ బాణాల శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ లీలావతి ఎంపీటీసీలు జే కే ప్రభాకర్, ఆదినారాయణ, అశ్వత్తప్ప, జయకిషన్ , చలపతి, నాయకులు మాధవరెడ్డి, నారాయణస్వామి, కో ఆప్షన్ మెంబర్ బషీర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ప్రసాద్, ఇర్ఫాన్, శంకర్ రెడ్డి,శ్రీనివాసులు, గోపాలప్ప తదితర వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలతో మహిళాభివృద్ధి

**ప్రజా వేదికలో మహిళలతో టీడీపీ, జనసేన అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు**

























## పరీక్షలను దృష్టిలో పెట్టుకొని దేవాలయాలు, మసీదు, చర్చిల్లో మైకులు పెట్టరాదని ఎస్సైకు వినతిపత్రం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఈ నెల 18వ తేదీన పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మండలంలోని దేవాలయాల్లో, చర్చిలలో, మసీదులలో సంబంధించి ఉదయము మరియు సాయంకాలం సమయాల్లో భక్తి పాటలు సౌండ్ నిలిపివేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఎస్సై శివాకి శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా గ్రామాల్లో ఉన్న దేవాలయలో భక్తి పాటలు పెట్టడం ద్వారా విద్యార్థులు చదువుకునేటప్పుడు ఇబ్బందికరంగా ఉంటుందని కావున పరీక్షలు అయ్యేంతవరకు ఎవరు పాటలు పెట్టుకోకుండా విద్యార్థులకు సహకరించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య కోరడం జరిగింది.




### పలు వివాహాల్లో
## పాల్గొన్న మెట్టు గోవిందరెడ్డి

**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలువురి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల వివాహ కార్యక్రమాల్లో చెర్లోపల్లి గ్రామము వైసిపి నాయకుడు రామిరెడ్డి కుమారుడు వివాహ కార్యక్రమంలో, నాగలాపురం గ్రామము వైసిపి నాయకుడు బి వన్నురస్వామి కుమారుడి వివాహం కార్యక్రమంలో, హిరేహాల్ గ్రామము వైసిపి నాయకుడు బి.వెంకటేశ్ సోదరుడు కుమారుడు వివాహ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం వైసిపి సమన్వయ కర్త మెట్టు గోవింద రెడ్డి పాల్గొన్ని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజ్ రాజ్ నాయక్, వైసిపి కన్వీనర్ ఎం వన్నురస్వామి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి, సర్పంచ్లు సుదర్శన రెడ్డి, హనుమంతరెడ్డి, పార్టీ నాయకులు రహంతుల్ల, గొల్ల సురేష్, గన్నిగౌడ, శివకుమార్, గంగిరెడ్డి, నల్ల బండ్ల వంద్రప్ప, రవి కుమార్,శివారెడ్డి, హను మంతరెడ్డి, తిమ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆశ్వీరదించండి... అభివృద్ధి చేస్తాం

**గుత్తి, మేజర్ న్యూస్ :** రైతు కుటుంబంలో పుట్టిన పేదల అకలి తెలిసిన నాయకుడి ప్రజల్లో మేమకమై ప్రజల అబివృద్ధి కి అనునిత్యం తపనపడే గుమ్మనూరు జయరాంను గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు అశీర్వదించాలని గుమ్మనూరు జయరాం సోదరుడు నారాయణ స్వామి, శ్రీరాములు అన్నారు శుక్రవారం గుత్తి పట్టణంలోని నూతన ప్రారంభించిన టిడిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కావాలి, అందుకే గుమ్మనూరు జయరాం మంత్రి పదవిని, ఎమ్మెల్యే పదవిని వదులుకొని తెలుగుదేశం పార్టీలో చేరారన్నారు. తాము అధిష్టానం ఆదేశాల మేరకే గుంతకల్లు నుండి పోటీ చేస్తున్నామని మొదట ఆలూరు నుండే పోటీ చేయాలనుకున్నాము అయితే చంద్రబాబు నాయుడు గుంతకల్లు నుండి పోటీ చేయాలని మమ్మల్ని ఆదేశించడంతో తమ గుంతకల్లు నియోజకవర్గం నుండి పోటీకి సిద్దంగా ఉన్నామని అన్నారు. టిడిపి కుటుంబ సభ్యులందరు ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం కలిసికట్టుగా గెలిపించుకొని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేయాలని అందుకు గుంతకల్లు నియోజకవర్గం పామిడి, గుత్తి, గుంతకల్లు పట్టణ మండల ప్రజలు తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బిజెపి పార్టీ మూడు కలిసి ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారని ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు. టిడిపిలో నాయకులు కార్యకర్తలు ఒక కుటుంబ సభ్యులుగా ఉన్నారని మనమందరం అధిష్టానం చెప్పిన మేరకే నడుచుకుందామని అందుకు అందరూ సహకరించాలని, గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుమ్మనూరు జయరాం ఒక రైతు కుటుంబం నుండి వచ్చి జెడ్పిటిసి గా ఉంటూ ప్రజారాజ్యం తరపున పోటీ చేసి స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు. 2014 సంవత్సరంలో వైసీపీ ఎమ్మెల్యేగా గెలుపొంది 2019లో మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిచి ప్రజల మెప్పు పొంది రాష్ట్ర మంత్రిగా కొనసాగారు వైసీపీలో వారు చేస్తున్న సైకో అరాచకాల వలన తాము బయటకు వచ్చి బీసీ సదస్సులో టిడిపి పార్టీలోకి చేరామని అధిష్టానం మీరు గుంతకల్లుకు వెళ్లి ప్రజలలో వద్ద తెలిసిన పార్టీకి కృషిచేసి మీరు గెలవండని ఆదేశించడంతో మేము గుంతకల్లు నుండి పోటీ చేస్తున్నాము అంతేకానీ స్థానిక నాయకులకు గానీ కార్యకర్తలకు గానీ వ్యతిరేకం కామన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మనూరు నారాయణ, గుమ్మనూరు శ్రీరాములు, గుమ్మనూరు ఈశ్వర్, గుమ్మనూరు నారాయణ, ప్రభాకర్ చౌదరి, రవితేజ, నారాయణస్వామి, రవితేజ, ఎంపీటీసీ నారాయణస్వామి, ప్రతాప్ లాయర్, సోమశేఖర్, సురేష్, రామకృష్ణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








### వ్యక్తిగత విమర్శలు వద్దు..
# అభివృద్ధిలో పోటీ పడదాం

### ఎంపీ తలారి రంగయ్య కు కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు హితవు

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** వెనుకబడిన కళ్యాణదుర్గను అభివృద్ధి చేసే విధంగా అభివృద్ధి చేసే విధంగా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సంకల్పంతో ఈ నియోజకవర్గాన్ని ఎంచుకొని కళ్యాణదుర్గం ప్రజల కుటుంబంలో తాను చేరిపోయానని ఈ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానే కానీ ఎవరో తనపై వ్యక్తిగత విమర్శలు చేస్తే దానికి విరుద్ధంగా నేను ప్రత్యూమర్శలు చేయడం అందులో పోటీ పడడం తనకు ఇష్టం లేదని కానీ అభివృద్ధి చేసేందుకు అభివృద్ధిలో పోటీపడేందుకు సిద్ధపడాలే కానీ వ్యక్తిగత విషయంలో విమర్శలు చేయడం భావ్యం కాదని ఎంపీ తలారి రంగయ్య కు సురేంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం కళ్యాణదుర్గం పట్టణంలోని సురేంద్రబాబు ప్రజా వేదికలు ఏర్పాటు చేసిన మహిళా శక్తి మహాశక్తి పేరిట నియోజకవర్గం వ్యాప్తంగా చైతన్యంలో భాగంగా మహిళ మహాసక్తి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగు ప్రొఫెషనల్ అధ్యక్షురాలు తేజస్విని హాజరయ్యారు. ఇందులో భాగంగా అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు మహిళలకు ప్రకటించిన మహిళల ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం పేరుతో విద్యార్థినులకు 15 వేల ఆర్థిక సాయం పథకాలను వివరిస్తూ మహిళాభివృద్ధి అనేక అద్భుతమైన పథకాలను ప్రకటించారని అందుకోసం మహిళా సంక్షేమం పురోభివృద్ధి సాధించాలంటే విజన్ ఉన్న చంద్రబాబు తోనే సాధ్యమని అందువల్ల మహిళలు మహాశక్తిగా ఉంటూ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి కూటమి పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకువచ్చేందుకు మహిళలు ముందుండి నడిపించి గెలిపించాలని ఈ సందర్భంగా సురేంద్రబాబు తెలియజేస్తూ సూపర్ సెక్స్ పథకాలు రాబోయే రోజుల్లో మహిళా సంక్షేమం కోసం ఎంతో పాటుపడే విధంగా తెలుగుదేశం పార్టీ ప్రణాళికలు రూపొందించిందని ఈ సందర్భంగా సురేంద్రబాబు మహిళలకు సూచించారు. ఈ సందర్భంలో భాగంగా సురేంద్రబాబు మొట్టమొదటిసారిగా ఎంపీ తలారి రంగయ్యను సూటిగా ప్రశ్నిస్తూ అభివృద్ధిలో పోటీ పడాలే కానీ వ్యక్తిగత విమర్శల వల్ల ఒరిగేదేమీ లేదని ఎంపీగా ఉండి ఈ నాలుగున్నర సంవత్సరాలు కళ్యాణదుర్గాన్ని పట్టించుకోని నువ్వు కళ్యాణదుర్గం ఇప్పుడు గుర్తుకొచ్చిందంటూ ఎంపీ రంగయ్యను ఘాటుగా చురకలంటించారు నువ్వు గతంలో ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి జీతం ఎలా తీసుకున్నా ఓ అదేవిధంగా నా సంస్థలు వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారికి జీతాలు చెల్లిస్తున్నానని నువ్వు ఎవరినైనా నీకు తెలిసిన ప్రజా ప్రతినిధులు ను అడిగి తెలుసుకో ఎందరో ప్రజలు ప్రజాప్రతినిధులు ఉద్యోగులు తనను సంప్రదించి తమ సమస్యలను తీర్చాలని తన దృష్టికి తీసుకువస్తే రోడ్లు వేయించానని వారి సమస్యలను తీర్చాలని ఈ సందర్భంగా ఎంపీ రంగయ్యను ఘాటుగా విమర్శించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ ప్రజల కుటుంబంలో తాను చేరిపోయానని ఇప్పుడు కళ్యాణదుర్గం ప్రజల కుటుంబ సభ్యుడిని అని ఇక ఈ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని మహిళా మణులకు తెలియజేశారు. ఈ నియోజకవర్గ ప్రజలు నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తాను గెలిచిన వెంటనే రెండున్నర సంవత్సరం లోపు 114 చెరువులకు మీరందిస్తానని పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని అన్ని విధాలుగా కళ్యాణదుర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా భారీ సంఖ్యలో మహిళా మణులు పాల్గొన్నారు.

### లాక్రోస్ పోటీల్లో
## జాతీయ స్థాయికి ఎంపిక

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఇటీవల సింగరాయకొండ లో ఈనెల 9 ,10 తేదీల్లో జరిగిన ఏపీ తొలి లాక్రోస్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్షిప్ లో అనంతపురం జిల్లా చెందిన చందన షైక్ అన్వర్ బాషా చక్కటి ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు ఆర్. డి. ప్రసాద్ తెలిపారు. ఈ టోర్నమెంట్లో వివిధ జిల్లాల నుంచి 15 జట్లు పాల్గొనగా అనంతపురం జిల్లా జట్టు విజయ కేతనం ఎగురవేసింది. ఆగ్రాలో ఈనెల 29, 30 ,31 తేదీలలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో అన్వర్ బాషా పాల్గొంటున్నారు. ఈ క్రీడాకారున్ని అనంతపూర్ జిల్లా కార్యదర్శి షైక్ షబ్బీర్, లాక్రోస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ .డి .ప్రసాద్ అభినందించారు.



### ప్రభుత్వ సిఫార్సు
## బదిలీలను రద్దు చేయాలి..

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు పోరాటాల ద్వారా సాధించుకున్న కౌన్సిలింగ్ విధానాన్ని అపహాస్యం చేస్తూ ప్రభుత్వమే సిఫార్సు బదిలీలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం




డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. సిఫార్సు బదిలీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమయ్య, రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప డిమాండ్ చేసారు. లేకుంటే ప్రభుత్వం తగు మూల్యం చెల్లించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవేంద్రమ్మ, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు, సీనియర్ నాయకులు మహమ్మద్ జిలాన్, బాబురావు, వివిధ మండలాల నాయకులు వీరేశ్వరాచారి, మహమ్మద్ గౌస్ పవన్ కుమార్ గంగాధర్ ఆదిశేషయ్య వెంకట నాయుడు ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.



## తనకల్లులో పోలీస్ కవాతు..

తనకల్లు, మేజర్ న్యూస్ : పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల పట్ల ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించడంతోపాటు ప్రశాంత వాతావ రణంలో ఎన్నికలు నిర్వాహనే లక్ష్యంగా బిఎస్ఎఫ్ (బార్డర్ సెక్యూరిటీ ఫోర్సు) కేంద్ర బలగాలు, తనక ల్లు పోలీ సులు శు క్ర వారం మండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన రహదారి గుండా ఆసు పత్రి వరకు, అనంతరం కొక్కంటి క్రాస్ ప్రధాన రహదారి,చెక్ పోస్ట్ వరకు, అలాగే కొక్కంటి, కొర్తికోట గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో ఎస్సై ధరణి బాబు, ఏఎస్ఐ నరసిం హులు, బిఎస్ఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీసులు పాల్గొ న్నారు.

# పార్టీకి మూల స్తంభాలు బూత్ కమిటీలు..

### - ఎమ్మెల్యే తనయుడు కిషన్ రెడ్డి

అమడగూరు, మేజర్ న్యూస్ : పార్టీ అభివృద్ధికి, మూల స్తంభాలైన బూత్ కమిటీలే కీలక మని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు దుద్దుకుంట కిషన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్ర వారం మండల కేంద్రం లోని చౌడేశ్వరి కళ్యాణ మండపంలో మండ లంలోని బూత్ కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లా డుతూ త్వరలో జరగ నున్న సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామస్థాయిలో బూత్ కమిటీ సభ్యులు కీలకపాత్ర వహిం చాలని ఆయన సూచించారు. ఎప్పటిక ప్పుడు బూత్ కమిటీ సభ్యులు సమన్వ యంతో పనిచేసి వచ్చే ఎన్నికల్లో ముఖ్య మంత్రి జగన్ అన్న ను, పుట్టపర్తి శాసనస భ్యులుగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని గెలిపించు కోవాల్సిన బాధ్యత బూత్ కమిటీ సభ్యులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆ ర్సిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్ లు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులతో బికే పార్థసారథి సమావేశం

పరిగి, మేజర్ న్యూస్ : పెనుకొండ పట్టణం తోటగేరికి చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు చంద్రమౌళి ఇంట్లో ముత్యాలమ్మ జాతర సందర్భంగా పుట్టపర్తి మండలం కొట్లపల్లి వద్ద సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బికె. పార్థసారథి హాజరయ్యారు. ఈ సంరద్భంగా టిడిపి సభ్యులు వారిని పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రవిశంకర్, సిద్ధలింగప్ప, సుబ్బారాయుడు, శంకర, ప్రసాద్, జిరాక్స్ శీనా, సాయి ప్రసాద్, శ్రీనివాసులు, నాగప్ప, బాలు నాయక్, దోని లక్ష్మీనారాయణ, సూరి, శివ, వెంకటేష్, అశ్వర్థ, కేశవ, మురళి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోషణ పక్వాడ వారోత్సవాలు

అమడగూరు, మేజర్ న్యూస్ :మండలంలోని ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో శు క్రవారం పోషణ పక్వా డ వారోత్స వాలు సూపర్వైజర్ గంగాదేవి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు.



కొట్టు వారి పల్లి సెక్టార్ పరిధిలోని పూల కుంట్లపల్లిలో పంచా యతీలోని అన్ని అంగ న్వాడి సెంటర్ లో పోషణ పక్వాడ ఉత్స వాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడి ఎస్ సూపర్వైజర్ గంగాదేవి మాట్లాడు తూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో మంచి పౌష్టికాహారం అందించాలని ఉద్దేశం తో కోట్లాది రూపా యలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారు లకు, గర్భవతులు, బాలింతలకు ప్రత్యే కంగా మంచి పౌష్టికా హారం అంగన్వాడి కార్యకర్తల ద్వారా అందిస్తుందన్నారు. ం ఈ కార్యక్రమం ఈనెల 23 వరకు అన్ని గ్రామా ల్లో ఘనంగా నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యక ర్తలు, ఆయాలు, పాల్గొన్నారు.

### అంగన్వాడి కేంద్రాల ద్వారా
## నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నాం
### - ఘనంగా పోషణ పక్వాడ వారోత్సవాలు..

అమడగూరు, మేజర్ న్యూస్ : కదిరి పట్టణంలో ఐసి డిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ పక్వాడ వారోత్స వాలను సిడిపిఓ రాధిక, సూపర్వైజర్ మమత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఇందిరా కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సైదాపురం అంగన్వాడి కేంద్రాలు 1,2, కుటాగుల లోని 2,3,4 , బోయ రామన్న గారి పల్లి కుమ్మర వాళ్ళపల్లి అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు పాల్గొన్నారు. సిడిపిఓ రాధిక మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో మంచి పౌష్టి కాహారం అందించాలని ఉద్దేశంతో కోట్లాది రూపాయలు ప్రభు త్వం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారు లకు, గర్భిణీలు, బాలింతలకు ప్రత్యే కంగా మంచి పౌష్టికా హారం అంగన్వాడి కార్యకర్తల ద్వారా అందిస్తుందన్నారు. రక్తహీనతతో బాధప డుతున్న వారికి కోడిగుడ్డు, బాలా మృతం తదితరు పోషకా హారాలు అంది స్తున్నట్లు వివరిం చారు ఈ కార్య క్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, లబ్ధిదారులు, తదిత రులు పాల్గొన్నారు.



## విద్యార్థి దశ నుంచే సమాజ సేవను అలవర్చుకోవాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే సమాజ సేవను అలవర్చుకోవాలని ఆర్ట్స్ కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు డా.శేషారెడ్డి సూచించారు. నగరంలోని నందమూరి నగర్ లో ఎన్ఎస్ఎస్ యూనిట్ 4 ఆధ్వర్యంలో జరుగు తున్న ప్రత్యేక శిబిరం శుక్రవారంతో ముగిసింది. ముఖ్యఅతిథిగా శేషారెడ్డి హాజరై మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత కీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ డి .సోమశేఖర్ మాట్లాడుతూ ప్రత్యేక శిబిరంలో విద్యార్థులు ఎమ్మెస్ నగర్ లో పర్యావరణ పరిశుభ్రత, అక్షరాస్యత, మొక్కలు పెంపకం, వాటి ఆవశ్యకత గురించి స్థానిక ప్రజలకు తెలియజేసినట్లు తెలిపారు. ఎంపీపీ స్కూల్ అధ్యాపకులు దేవరాజు మాట్లాడుతూ చదువుతోపాటు సామాజిక సేవ అవసరమని తెలిపారు. కమిటీ సభ్యులు మల్లేశ్వరి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేపట్టిన కార్యక్రమాలు చాలా ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా. మనోహర్ రెడ్డి, డా. ఈశ్వర్ రెడ్డి, ఎన్వి ఎల్ నరసింహం, సుగ్గప్ప, రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా కాపాడండి

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : సిపిఎం పార్టీ కార్యాలయంలో ఈరోజు 15-03-2024 పుట్టపర్తి పరిసరాలలోని అక్రమానికి గురవుతున్న అసైన్డ్ భూములపై విలేకరుల సమావేశం జరిగింది. పుట్టపర్తి మరియు కొత్తచెరువు మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయి. ఈ అక్రమాలను అడ్డుకోవడానికి రెవిన్యూ శాఖ గాని మున్సి పాలిటీ వారు గాని అగ్నిమాపక సిబ్బంది గానీ ఎలాంటి చొరవ చూపడం లేదు. అందువలన కబ్జాదారులకు ఎకరాల కొద్ది భూమి స్వాధీనం చేసుకుంటున్నారు. సర్వేనెంబర్ 483-1 లొ ప్రభుత్వ భూమి 164 ఎకరాలు కొత్తచెరువు పొలంలో ఉంది. పుట్టపర్తి మండలం యనవలపల్లి లో సర్వేనెంబర్ 454 -2,454-3,454-6, లో కోట్ల విలువ చేసే భూమి 3 ఎకరాల 6 సెంట్లు ఇది పక్కా ప్రభుత్వ భూమి వీటిలో అక్రమంగా పెద్ద పెద్ద బంగ్లాలు స్విమ్మింగ్ పూల్ లో ఐదు అంతస్తుల భవనం ఒక ప్రైవేటు వ్యక్తి కబ్జా చేసుకుని వీటిని అన్నింటినీ కట్టడం జరిగింది. అదేవిధంగా కప్పల బండ పొలం సర్వేనెంబర్ 127-3ఇూ,127-3దీ%,127-2,195-3,195-4,195-5,మొత్తం విస్తీర్ణం 14 ఎకరాల 61 సెంటు. ఈ భూమి మామిళ్ళ కుంట క్రాస్ రైల్వే స్టేషన్ పక్కన ఉన్నన్నారు. ఈ విలేకర్ల సమా వేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ,ఇంతియాజ్ , జిల్లా కార్యదర్శి, వెంకటేష్. పట్టణ కార్యదర్శి బ్యాల్ల అంజి, పార్టీ సీనియర్ నాయకులు రామకృష్ణ ,ఆఫీస్ కార్యదర్శి సిద్ధు పాల్గొన్నారు.

## లాక్రోస్ పోటీల్లో జాతీయ స్థాయికి ఎంపిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఇటీవల సింగరాయకొండ లో జరిగిన ఈనెల 9 ,10 తేదీల్లో ఏపీ తొలి లాక్రోస్ మెన్ అండ్ ఉమెన్ ఛాంపియన్షిప్ లో అనంతపురం జిల్లా చెందిన చందన షైక్ అన్వర్ బాషా చక్కటి ప్రతిభ కనపరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు ఆర్. డి. ప్రసాద్ తెలిపారు ఈ టోర్నమెంట్లో వివిధ జిల్లాల నుంచి పదియదు జట్లు పాల్గొనగా అనంతపురం జిల్లా జట్టు విజయ కేతనం ఎగురవేసిందని తెలిపారు . ఆగ్రాలో ఈనెల 29, 30 ,31 తేదీలలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో అన్వర్ బాషా పాల్గొంటున్నారని, ఈ క్రీడాకారున్ని అనంతపూర్ జిల్లా కార్యదర్శి షైక్ షబ్బీర్ , లాక్రోస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ .డి .ప్రసాద్ అభినందించారు.

## అధ్యాపకులకు ముగిసిన శిక్షణ తరగతులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల లో ఐదు రోజులపాటు జరిగిన అధ్యాపకుల శిక్షణా కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. గుంతకల్ , అనంతపురం పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాలల నుంచి జంతు శాస్త్ర, జీవ సాంకేతిక శాస్త్ర, జీవరసాయన శాస్త్ర అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రతిరోజు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం లోని వివిధ ప్రొఫెసర్లు , స్థానిక కి రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ జయప్ప డాక్టర్ రాజశేఖర్ లు ఆధునిక అంశాలను అధ్యాపకులకు బోధించి తద్వారా విద్యార్థులకు మెరుగైన బోధన అందించడానికి తగు సూచనలు ఇచ్చారు. ముగింపు కార్యక్రమంలో ఆన్లైన్ ద్వారా కళాశాల విద్య కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్ , ఓ ఎస్ డి డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొని అధ్యాపకులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దివాకర్ రెడ్డి, ఎన్ఆర్సి కోఆర్డినేటర్ లక్ష్మీకాంతంని అభినందించారు. అనంతరం అధ్యాపకులకు సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ డాక్టర్ ఎ సి ఆర్ దివాకర్ రెడ్డి , డా.భక్తవత్సలం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జే కే సి మెంటార్ సి ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ తగలకుండా తగిన చర్యలు తీసుకోవాలి

**పుట్టపర్తి టౌన్** మేజర్ న్యూస్ : వడదెబ్బ , సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఇమ్యూనికేషన్ డాక్టర్ కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లిలో వడదెబ్బ పైన సీజనల్ వ్యాధుల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రత ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు. వారానికి ఒకసారి డ్రై డే పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పోషక ఆహారం తీసుకొని ఆరోగ్యవంతమైన జీవనం గడపాలన్నారు. వేసవిలో ఉష్ణోగ్రతలు అధికం అవుతున్నాయని ఉదయం 10 గంటల లోపు మధ్యాహ్నం 3 గంటల తర్వాత ఇంటి నుంచి బయటకు వస్తే బాగుంటుందన్నారు. కాటన్ దుస్తులు ధరించాలని ప్రయాణంలో చెప్పులు గొడుగు నీరు తప్పనిసరిగా తీసుకువెళ్లాలన్నారు. తరచు మీరు ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవాలని అస్వస్థతకు గురైతే వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కార్యకర్త నగేష్, సబ్ యూనిట్ అధికారి రమణయ్య, సూపర్వైజర్ వెంకటరమణ, సచివాలయం అడ్మిన్ రవీంద్రనాయక్, ఆరోగ్య కార్యకర్త అనురాధ, ఆశా కార్యకర్త గులాబ్జాన్, లక్ష్మీ దేవి తదితరులు పాల్గొన్నారు





# ఆరోగ్య సురక్ష కార్యక్రమం

తనకల్లు, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమం ఏర్పాటు చేయ బడిందని అందరూ సద్వినియోగం చేసు కోవాలని మండల పి. హెచ్. సి వైద్యులు లోకేశ్వర్ రెడ్డి, ధర్మ రాజులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తనకల్లు సచివా లయ-1 పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో పూల నరసింహులు హాజర య్యారు. ఈ కార్య క్రమం ద్వారా 406 మందికి బీపీ, షుగర్, థైరాయిడ్, కంటి సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి ఒక నెలకు సరి పడా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో ముబిసిరా, సులోచన, గణేష్ రెడ్డి, సూపర్వైజర్లు ,ఏఎన్ ఎంలు హెల్త్ అసిస్టెంట్లు ఎమ్. ఎల్.హెచ్. పి. లు,ఆశా కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.